TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

శుక్రవారం జనవరి 30, 2026 | సంపుటి :01 | సంచిక :15 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

**ముగ్గురికి బెయిల్ మంజూరు..మరో ఇద్దరికి రద్దు**



2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు
- నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి




ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శు క్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. పేజి 2లో ▶

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

## ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ

### రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య




పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ÷ాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

**ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి**



అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పేజి 2లో ▶

# అదృష్టంతో విజయం వరించదు

**కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం**

**గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం**

**హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్**




విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2లో

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి

**నకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన అనిత**



రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పేజి 2లో ▶

## జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

**మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు**

**వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో

# కేసీఆర్‌కు నోటీసులు..

## ఇది విచారణ కాదు.. ప్రతీకారం:



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కక్ష సాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది విచారణ కాదని, ప్రతీకారమని, రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు.

పేజి 2లో ▶

## నిశ్చింతగా ఉండండి.. ఆ ప్రచారం పూర్తిగా అవాస్తవం: సజ్జనార్




బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. 2లో

## మేడారం అభివృద్ధికి కేంద్రం సాయం చేయలేదు: పొంగులేటి



మేడారం: మేడారం అభివృద్ధికి కేంద్రం నయా పైసా సాయం చేయలేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి చెప్పారు. మేడారంలో మంత్రి సీతక్కతో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “మేడారం అభివృద్ధికి కేంద్రం రూ.3.26 కోట్లు ఇచ్చినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. అందులో వాస్తవం లేదు. కిషన్ రెడ్డి మాటలు చెప్పడం తప్పు.. చేసిందేమీ లేదు. మేడారాన్ని పూర్తిస్థాయిలో మేం అభివృద్ధి చేస్తాం” అని తెలిపారు.

## అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను దత్తత తీసుకున్నా:



విశాఖపట్నం: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. తన తల్లి అంజనా దేవి జన్మదినం సందర్భంగా జూపార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదిపాటు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. రెండు జిరాఫీలకు ఏడాదిపాటు అయ్యే ఖర్చు మొత్తం భరించనున్నట్లు తెలిపారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పేజి 2లో ▶

# సంపాదకీయం

## అమెరికా కుట్రను తిప్పికొట్టిన ఇరాన్

ఎలన్ మస్క్ ప్రపంచ కుబేరుడు. ట్రంప్‌కి కుడి భుజం. అతడి నెట్‌వర్క్ పేరు స్టార్‌లింక్. ఈ శాటిలైట్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి ఇతర దేశాల్లో తప్పుడు ప్రచారాన్ని చేయడం, అంతర్గత కుట్రలను ప్రోత్సహించడం, అమెరికాను ఎదిరించే ప్రభుత్వాలను కూలదోయడం వంటివి చేస్తూంటారు. ఈ కుట్రలలో, ముఖ్యంగా అరబ్ దేశాల విషయంలో అమెరికాకు తోడుగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తోంది. ఆ దేశపు గూఢచారి సంస్థ మొసాద్ అత్యంత ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తుంది. బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్ నుంచే పెగాసస్ గూఢచర్య పరిజ్ఞానాన్ని కొన్నది.

రష్యా తర్వాత ఆర్థికంగా అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్న దేశం ఇరాన్. ట్రంప్ రెండవసారి అధికారంలోకి వచ్చాక, ఇరాన్ మీద కొత్తగా మరిన్ని ఆంక్షలు ప్రకటించాడు. వాటి ప్రభావం వలన ఇరానియన్ కరెన్సీ అయిన రియాల్ విలువ కేవలం మూడు నెలల్లోనే అమాంతం 73 శాతం పడిపోయింది. ఒక డాలర్‌కు 8,17,000 రియాళ్లు ఉండేది కాస్తా అమాంతం 14,20,000 రియాళ్లకు పడిపోయింది. దాంతో ఆహార వస్తువుల ధరలు 72 శాతం పెరిగిపోయాయి. వార్షిక ద్రవ్యోల్బణం 42.2 శాతానికి చేరింది. ఈ దెబ్బకి తట్టుకోలేక ఇరాన్ లోని వ్యాపారులు తమ వ్యాపారాలను స్వచ్ఛందంగా మూసేసుకున్నారు. ప్రజల అసంతృప్తి తారాస్థాయికి చేరింది.

ఈ పరిస్థితిని ఉపయోగించుకోడానికి అమెరికా, ఇజ్రాయిల్ గూఢచర్య విభాగాలు రంగంలోకి దిగాయి. ప్రజల అసంతృప్తిని ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వాడుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇందుకు ప్రధాన ఆయుధంగా శాటిలైట్ టెక్నాలజీని ఉపయోగించడానికి పూనుకున్నాయి.

స్టార్‌లింక్ తన టెర్మినళ్ళని రహస్యంగా ఇరాన్ లోకి పంపించింది. 50,000 నుండి 1,00,000 మధ్య సంఖ్యలో ఆ టెర్మినళ్ళు జనవరి 2026 కల్లా ఇరాన్ లోకి ప్రవేశించాయి. ఇరాన్ తన ఇంటర్నెట్‌ను ఆపిన మరుక్షణం ఇవన్నీ ఇరాన్ వ్యాప్తంగా సమాంతర ప్రసార వ్యవస్థను నడపడానికి సిద్ధం అయ్యాయి. ఇంత యంత్రాంగం ఒక్క రోజులో సిద్ధం అయినది కాదు. బైడెన్ కాలంలోనే సెప్టెంబర్ 2022లో ఈ కార్యక్రమానికి ప్రత్యేక అనుమతి ఇచ్చాడు. ఆ తర్వాత ఇరాన్ జూన్ 2025లో ఇజ్రాయిల్‌తో గాజా మానవ హననం విషయంలో తలపడినప్పుడు స్టార్‌లింక్ చొరబాటు ఉధృతం అయింది. డిసెంబర్ 2025 నాటికి స్టార్ లింక్ ఇరాన్ వ్యాప్తంగా నెట్‌వర్క్‌ను సిద్ధం చేసింది. ఇక దానిని పని చేయించడమే తరువాయి.

ఇంత ఏర్పాటు జరిగాక అమెరికా, ఇజ్రాయిల్ గూఢచర్య సంస్థలు తమ ఉత్సాహాన్ని దాచుకోలేకపోయాయి. మొస్సాద్ ఇరాన్ లోని తిరుగుబాటుదారులను ఉద్దేశించి "మేం మీతోనే ఉన్నాం. కేవలం మాటల సహాయమే కాదు. మీకు భౌతికంగా కూడా చాలా దగ్గర్లో ఉన్నాం." అని ప్రకటించింది. సిఐఎ మాజీ డైరెక్టర్ మైక్ పాంపియో "రోడ్ల మీదకి వచ్చిన ఇరానియన్లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఆ పక్కనే ఉన్న మొసాద్ ఏజంట్లకూ శుభాకాంక్షలు." అని సోషల్ మీడియాలో నేరుగా పోస్టు పెట్టాడు. వీళ్ళకి దాదాపు 7 కుర్దిష్ ఉగ్రవాద గ్రూపులు తోడయ్యాయి. ఇరాక్ నుంచి కొన్ని గ్రూపులు సరిహద్దు దాటి ఇరాన్‌లో ప్రవేశించడానికి సన్నాహాలు చేసుకున్నాయని టర్కీ గూఢచారి సంస్థ ఇరాన్ ప్రభుత్వానికి సమాచారం అందించి జాగ్రత్త పడమని హెచ్చరించింది. డిసెంబర్ 29న ఐరాసకు అమెరికా రాయబారిగా ఉన్న మైక్ వాల్ట్జ్ "ఇరాన్ ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు. రోడ్ల మీదకు వచ్చిన ఇరానియన్లకు మేము అండగా ఉన్నాం" అంటూ బహిరంగంగా ప్రకటించాడు. జనవరి 15 నాటికి అవసరమైతే సైనికపరంగా జోక్యం చేసుకోవడానికి కావలసిన ప్రతిపాదనలను అధికారులు ట్రంప్ ముందు ఉంచారు. అమెరికన్ పత్రికలు "కొద్ది గంటల్లోనే టెహ్రాన్ మీద బాంబుల వర్షం కురవనుంది" అంటూ రాశాయి.

ఇంతవరకూ అమెరికా-ఇజ్రాయిల్ అనుకున్న పథకం ప్రాకరమే సాగింది. ఇక్కడి నుండే కథ అడ్డం తిరిగింది.

స్టార్‌లింక్ నెట్‌వర్క్‌ను మొత్తం స్తంభింపజేసే ఎత్తుగడను ఇరాన్ అమలు చేసింది. ఇందులో మూడు ప్రత్యేక తరహాల సామర్థ్యాలు వ్యక్తం అయ్యాయి. వాటికి మూలం జిపిఎస్ సిగళ్లు స్టార్‌లింక్‌కి అందకుండా చేయడం. హైపవర్ జోక్యం ద్వారా ఇరానియన్ యంత్రాంగం స్టార్‌లింక్ టెర్మినళ్ళు తమ కనెక్టివిటీ కోల్పోయేట్లు చేయగలిగాయి. ఆ టెర్మినళ్ళ జోలికి పోకుండానే వాటిని నిరుపయోగం చేయగలిగింది ఇరాన్.

ఇక రెండవ టెక్నిక్: స్టార్‌లింక్‌కు చెందిన హైఫ్రీక్వెన్సీ కెయు-బ్యాండ్ (10.9-14 గిగా హర్ట్జ్) కెఎ-బ్యాండ్ (18-40 గిగా హర్ట్జ్) యూనిట్లను లక్ష్యంగా చేసుకుని మొబైల్ జామింగ్ యూనిట్లను ఉపయోగించింది. ఒక పేట నుండి మరొక పేటకు ఈ మొబైల్ యూనిట్లు కదులుతూ అనేక ప్రాంతాలలో స్టార్‌లింక్ నెట్‌వర్క్ పని జరగకుండా ఆటంకపరిచాయి.

మూడవది: 2024-2025 మధ్య కాలంలో రష్యా నుండి ఎలక్ట్రానిక్ సమరం సాగించే సామగ్రిని, సంబంధిత టెక్నాలజీని ఇరాన్ పొందింది. కరుసుఖా-4 సిస్టమ్‌లు, బ్రాడ్‌బ్యాండ్ జామర్లు ఇరాన్‌కు రష్యా నుంచి వచ్చి చేరాయి. 5000 కి.మీ. దూరంలో ఉండే సమాచార వ్యవస్థను సైతం జామ్ చేసే ముర్మన్స్క్ -బిఎన్ లాంగ్ రేంజ్ ఇడబ్ల్యు సిస్టమ్‌లు రంగంలోకి వచ్చాయి. రష్యా నుంచి, చైనా నుంచి వచ్చిన నిపుణులు ఇరానియన్లకు వాటిని ఉపయోగించే పద్ధతులను నేర్పారు.

వీటి ఫలితాలు చాలా అద్భుతంగా వచ్చాయి. జనవరి 8న ఇరాన్ ఇంటర్నెట్ వ్యవస్థను నిర్వీర్యం చేసి స్టార్‌లింక్ వ్యవస్థను పూర్తిగా యాక్టివేట్ చేయాలన్నది అమెరికా- ఇజ్రాయిల్ వ్యూహం. అనుకున్నట్టే జనవరి 8న ఇరాన్ ఇంటర్నెట్ వ్యవస్థలో 98.5 శాతం పని చేయడం మానేసింది. భూగోళ ఉపరితలపు కనెక్టివిటీ సాధారణంగా ఉండే స్థాయిలో 2 శాతం కన్నా తక్కువకు పడిపోయింది. కాని తిరుగుబాటుదారులకు కీలకంగా అవసరం అయిన స్టార్‌లింక్ వ్యవస్థ దాదాపుగా పని చేయడం మానేసింది.

జనవరి 15న అమెరికా టెహ్రాన్ మీద బాంబు దాడులకు సర్వం సిద్ధం చేసింది. ఈ లోపు, జనవరి 8 నుండి 15 మధ్య కాలంలో ఇరాన్‌లో అల్లర్లు చెలరేగడానికి కావలసిన ఏర్పాటు స్టార్‌లింక్ ద్వారా జరగాల్సి వుంది. బాంబు దాడులు జరగనున్నాయి కనుక అమెరికా తన సైనిక దళాలను కతార్ ఎయిర్‌బేస్ నుండి ఖాళీ చేయించింది. ఇరాన్ తన విమానాశ్రయాలను మూసివేసింది. కాని జనవరి 15న బాంబు దాడుల గురించి అమెరికా ఇవ్వవలసిన ఆదేశాలు మాత్రం రాలేదు. "చాలా ముఖ్యమైన వర్గాల నుండి మాకు అందిన సమాచారం ప్రకారం ఇరాన్‌లో మారణహోమం ఆగిపోయిందని తెలుస్తోంది. అందుచేత మా వైపు నుండి బాంబు దాడులు నిలిపివేస్తున్నాం" అని ట్రంప్ స్వయంగా ప్రకటించాడు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు

కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.

## కేసీఆర్‌కు నోటీసులు..

### ఇది విచారణ కాదు.. ప్రతీకారం:

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

"సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. వివిధ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం.. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు.. ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం"అని కేటీఆర్ తెలిపారు.

ఎన్నికలు జరుగుతున్నాయనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధాకరమన్న ఆమె.. సిట్ విచారణ సీరియస్‌గా జరగట్లేదని ఆక్షేపించారు. ఈ కేసులో విచారణ ఎక్కడో ఒక దగ్గర పూర్తికావాలని పేర్కొన్నారు. విచారణను పూర్తి చేసే ఉద్దేశం ఉందా లేదా అనేది ఎవరికీ అర్థం కావడంలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు శిక్షపడాల్సిందేనని స్పష్టం చేశారు.

## నిశ్చింతగా ఉండండి.. ఆ ప్రచారం పూర్తిగా అవాస్తవం: సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు.

"దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యత!!" అని పేర్కొన్నారు.

## అమ్మ పుట్టినరోజునాడు రెండు జిరాఫీలను దత్తత తీసుకున్నా:

మొదటి పేజీ తరువాయి



జూ పార్కులో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను పవన్ ప్రారంభించారు. జూపార్కులోని నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దకు వెళ్లి వాటికి ఆహారం అందించారు. వాటి పేర్లను జూ క్యురేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీల శాలలను పరిశీలించారు. కంబాలకొండ ఎకో పార్కులో నగరవనాన్ని ప్రారంభించారు. ఎకో పార్కులోని చెక్క వంతెనపై వాక్ చేశారు. అక్కడ పెరుగుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## అదృష్టంతో విజయం వరించదు

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి

ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు. బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి

ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి



మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు. అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్లలోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.ం

## జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్టాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

## సమ్మక్క సారాలమ్మను దర్శించుకున్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దంపతులు మేడారం సమ్మక్క సారలమ్మను గురువారం దర్శించుకున్నారు. గద్దెలను తాకి అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ నిలువెత్తు బెల్లాన్ని అమ్మవారికి సమర్పించారు. సమ్మక్క సారలమ్మ దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు.

## జగద్గిరిగుట్ట సిఐకి అభినందనలు తెలిపిన పురేందర్ రెడ్డి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎల్లప్పుడూ ప్రజలకు సహకరిస్తూ కృషి చేస్తారని అధికారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీ నర్సింగ్ రావు ఎస్ శ్రీధర్ రావు జి ప్రసాద్ గణేష్ రాజు రమేషు తదితరులు సిఐకి అభినందనలు తెలిపారు.

## జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్ కల్యాణ్



**భారతీయ తెలుగు విశాఖ పట్టణం**
పవన్ కల్యాణ్ తన తల్లి అంజనా దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని అరుదైన నిర్ణయం తీసుకున్నారు. గురువారం విశాఖలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కును సందర్శించిన ఆయన, అక్కడ ఉన్న రెండు జిరాఫీలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఏడాది పాటు వాటి సంరక్షణ, ఆహారం , పోషణకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని వెల్లడించారు.
తన కుటుంబమంతా జంతు ప్రేమికులమని, ఈ దత్తత ద్వారా సమాజంలో వన్యప్రాణి సంరక్షణ పట్ల అవగాహన కల్పించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.
సుమారు 650 ఎకరాల్లో విస్తరించి ఉన్న విశాఖ జూ పార్కును పవన్ కళ్యాణ్ ఆద్యంతం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎలుగుబంట్ల ఎన్ క్లోజర్ ను ప్రారంభించడంతో పాటు, బటర్ ఫ్లై పార్కులో సీతాకోక చిలుకలను విడుదల చేశారు. ఏనుగులు, పులులు, సింహాలు , ఆఫ్రికన్ చిలుకల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.
కంబాలకొండ ఎకో పార్కులో 50 ఎకరాల్లో అభివృద్ధి చేసిన నగరవనాన్ని ప్రారంభించారు. పర్యావరణ సమతుల్యతలో వన్యప్రాణుల పాత్ర కీలకమని, వాటిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలని, తమకు నచ్చిన జంతువులను దత్తత తీసుకుని వన్యప్రాణి సంరక్షణలో చేయూతనివ్వాలని కోరారు. విశాఖ జూను అంతర్జాతీయ ప్రమాణాలతో మరింత అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు.

## వీరేంద్ర చౌదరికి రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు




**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి ప్రతినిధి**
త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి ప్రతిష్టాత్మక 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు–2026' ప్రదానం శేశారు. ?విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి ని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన,ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు "రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు–2026" అందజేసారు.
విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఒలిస్టిక్ లెర్నింగ్ త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు.
త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా ఐఐటి ,నీట్ ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. "యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ మరియు నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం" అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలియచేశారు.
గౌరవప్రదమైన అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి కి అభినందనలు తెలియజేశారు.

# న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలి

**– వన్ మ్యాన్ ఆర్మీ --- బి. శంకర్ ను గెలిపించండి**
**– సీనియర్ అడ్వకేట్ కాసుల వినోద్**







**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 29:**
హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవడంలో విఫలమైతే న్యాయం తిరస్కరించబడుతూనే ఉంటుందని, అందువల్ల సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలని సీనియర్ అడ్వొకేట్ కాసుల వినోద్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేస్తున్న బి.శంకర్ కు మద్దతుగా న్యాయవాదులతో కలిసి గురువారం ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు నేడు న్యాయం కోసం నిలబడకపోతే, మనకు ఇంకెప్పుడూ అవకాశం రాకపోవచ్చునని అన్నారు. తన ధైర్యం సమగ్రతను ఇప్పటికే నిరూపించుకున్న నాయకుడు శంకర్ కు మీ విలువైన ఓటును వేయాలని ఆయన న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

వన్ మ్యాన్ ఆర్మీ --- బి. శంకర్

ఇతరులు మౌనం వహించాలని నిర్ణయించినప్పుడు బి. శంకర్ లేచి నిలబడి న్యాయం కోసం తన గొంతును పెంచాడు.న్యాయవాదులు కష్టపడి సంపాదించిన సంక్షేమ నిధులు దుర్వినియోగం మరియు మోసం జరిగినప్పుడు ఆయన బార్ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడారు. ఈ నిధులు మన భద్రత కోసం ఉద్దేశించబడ్డాయి. ప్రైవేట్ జేబులు నింపడానికి కాదు.
న్యాయవాదులు సరైన ప్రతినిధిని ఎన్నుకోవడంలో విఫలమైతే, న్యాయం తిరస్కరించబడుతూనే ఉంటుంది. ఇది తెలివిగా ఎంచుకోవలసిన సమయం---గుడ్డిగా కాదు, ఎవరైనా తెలిసినవారు లేదా సుపరిచితులు కాబట్టి.
"అభి నహి, తో కభి నహి."
ఇప్పుడు కాకపోతే, ఎప్పుడు?
మనం నేడు న్యాయం కోసం నిలబడకపోతే, మనకు ఇంకెప్పుడూ అవకాశం రాకపోవచ్చు. తన ధైర్యం మరియు సమగ్రతను ఇప్పటికే నిరూపించుకున్న నాయకుడికి మీ విలువైన ఓటును ఇవ్వండి.
బి. శంకర్‌కు ఓటు వేయండి --- వన్ మ్యాన్, వన్ మిషన్, వన్ ఓటు వేయాలని కాసుల వినోద్ కోరారు.

# కొవ్వూరి బసివి రెడ్డి అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి: మాజీ డిసి చైర్మన్ కొవ్వూరి త్రినాధ రెడ్డి

**– భూమంచి రెడ్డి మూలాలులో బసివిరెడ్డి పాత్ర చిరస్మరణీయం**

**భారతీయ వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
కేవలం సంపాదన కూడా పెట్టడమే కాకుండా ఆర్జించిన ఆస్తులను సమాజ హితం కోసం వినియోగించిన మహనీయులు, మానవతా మూర్తి దాతృత్వానికి అసలైన స్ఫూర్తి కొవ్వూరి బసివి రెడ్డి అని మాజీ డిసి చైర్మన్ కొవ్వూరి త్రినాధ రెడ్డి అన్నారు. గురువారం త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ భూ మంచి రెడ్డి సామాజిక వర్గపు మూలాలను, గౌరవాన్ని కాపాడటంలో బసివిరెడ్డి పాత్ర చిరస్మరణీయమని అని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పోరాడి తమ మూలాలు చెంగల్పట్టు ప్రాంతానికి



చెందినవేనని నిరూపించారని, నేటి తరం అనుభవిస్తున్న సామాజిక గౌరవం బసివి రెడ్డి చేసిన పోరాట ఫలితమేనని త్రినాథ్ రెడ్డి తెలిపారు. బసివి రెడ్డి చిన్నతనం నుంచే వ్యాపార మెళకువలను అలవర్చుకుని, ముఖ్యంగా బియ్యం వ్యాపారంలో నిబద్ధతతో కృషిచేసి అపారమైన కీర్తి ప్రతిష్టలు గడించారని గుర్తు చేశారు. బ్రిటిష్ మహారాణి సైతం బసివి రెడ్డి సేవలను గుర్తించి అభినందనలేక పంపడం ఒక చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. బ్రిటిష్ మహారాణి పట్టాభిషేక సమయంలో ఆ రోజుల్లో నే లక్ష రూపాయల భారీ విరాళాన్ని పంపడం ఆయన దాతృత్వానికి నిదర్శనం అని త్రినాధ రెడ్డి చెప్పారు. గొల్లల మామిడాడ లో ప్రసిద్ధ సూర్య దేవాలయ నిర్మాణంతోపాటు వేలాది ఎకరాల ఆస్తులను ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు కేటాయించిన ఘనత బసవ రెడ్డిది అని త్రినాథ్ రెడ్డి కొనియాడారు. ఆ రోజుల్లోనే ప్రజల దాహార్తి తీర్చేందుకు అనేక ప్రాంతాల్లో బావులు తవ్వించడం, ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి, బాటసారులకు, నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టే వితరణశీలిగా పేరు ప్రఖ్యాతులు గాంచారని అన్నారు. సామర్లకోటలో రైల్వే ప్రయాణికుల కోసం నిర్మించిన సత్రం అప్పట్లో గొప్ప ఆసరాగా నిలిచిందని చెప్పారు. హోటల్ సౌకర్యం లేని ఆ రోజుల్లో ప్రయాణికులు సత్రంలో భోజనం చేసి వెళ్లే వారంటే బసివి రెడ్డి ముందు చూపు ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని త్రినాథ్ రెడ్డి అన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన మహనీయులు కొవ్వూరి బసివిరెడ్డి విగ్రహం గొల్లల మామిడాడలో ప్రతిష్టించనున్న చింతా దొరబాబు కి కొవ్వూరి వంశీయులే కాకుండా యావత్ రెడ్డి సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు అందిస్తుందని ఆర్థికంగా లేదా ఇతర రూపాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సందర్భంగా బసివి రెడ్డి విగ్రహ ప్రతిష్ట తలపెట్టిన దొరబాబు కు ప్రత్యేక అభినందనలు అని త్రినాథ్ రెడ్డి అన్నారు.

# సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాజకీయ వారసురాలు అనన్య

**– మున్సిపల్ ఎన్నకల్లో మొదటి అడుగు**
**– పరువు కోసం కాంగ్రెస్... ఉనికికోసం బిఆర్ఎస్... గెలుపు కోసం బీజేపీ పోరాటం**

**భారతీయ వెలుగు: తెలంగాణ బ్యూరో, జనవరి:29,**
తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కుటుంభం నుండి అయన రాజకీయ వారసురాలు అనన్య మున్సిపల్ ఎన్నకల్లో రాజకీయంగా మొదటి అడుగు వేశారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, ఈరోజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గడ్డం. అనన్య వెంట ఉన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకున్నారు. తొలి ప్రయత్నంలో గెలుపే లక్షంగా పావులు కదుపుతున్న అధికార పార్టీ శ్రేణుల నుండి బలమైన కార్యకర్తలను తమ వైపు తిప్పుకోవాలని ప్రతిపక్ష బిఆర్ ఎస్, బీజేపీ పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఈ క్రమంలో మాజీ మంత్రి చెంద్రశేఖర్ పుత్రిక డాక్టర్ చెంద్ర ప్రియను మున్సిపల్ ఎన్నికల భరిలో దింపేందుకు చర్చలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచెంద్ర రావు ను ఇటీవలే కలిశారు. మాజీ



ఎమ్మెల్యే డాక్టర్. మెతుకు ఆనంద్ కూడా చెంద్ర ప్రియా అభ్యర్థిత్వం పై మంతానలు జరిపినట్లు సమాచారం. చెంద్రప్రియ ను భరిలో దింపితేనే అధికార పార్టీ కీ దీటుగా ఎదుర్కొంటారానే ప్రచారం పట్టణంలో కొనసాగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 గ్యారంటీలు అమలు పర్చడంలో విఫలం అయ్యిందనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకు పోవాలని ప్రతిపక్ష పార్టీలు ఈ ఆయుధాన్ని ప్రయోగించాలని చూస్తున్నాయి. దీనికోసం అవసరమైతే రాజకీయాలకు అతిహితంగా భిజెపి, బిఆర్ఎస్ లోపాయికారా ఒప్పందం కుదుర్చుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీలో ఇటీవల జరిగిన డిసిసి ప్రసిడెంట్ నియామకంలో చోటు చేసుకున్న పరిణామాలు నాయకుల మధ్య బేధభిప్రాయాలు ఆ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు స్వపక్షంలో పట్టణ పరిధిలో నీ ముఖ్య నాయకులు చర్చించు కుంటున్నారు. ఈ సంఘట నలను తమకు అనుకూలంగా మల్చు కుంటామని, ఇటు బీజేపీ, అటు బిఆర్ఎస్ నాయకులు లు దిమతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని, అధికారం ఛేజిక్కించు కోవాలని, ఒప్పందం కుదిరినట్లు, రాష్ట్రంతో పాటు అన్ని జిల్లాల్లో, పట్టణాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, ప్రచారం ఊపందుకుంది. ఈ సమాచారం పల్లెప్రాంతాలు చేరడం తో అధికార పార్టీ నాయకులు కంగు తింటున్నారు. యువత తమ వైపే ఉందనే ధీమాతో బీజేపీ ఈ ఎన్నికల్లో ప్రతి వార్డు, కార్పొరేట్ స్థానాల్లో పోటీకి దిగుతోంది. మహా రాష్ట్ర ఎన్నికల్లో ఆదిక్య స్థానాల్లో బీజేపీ గెలిచిందని తెలంగాణ లో కూడా తమ పార్టీకే మద్దతు లభిస్తుందనే నమ్మకాన్ని నమ్ముకున్నారు. ఈ ఎన్నికల్లో అధిరపార్టీ పరువు కోసం, ప్రతిపక్షాలు ఉనికి కోసం పోరాడుతున్నాయనీ పరిశీలకులు వాపోతున్నారు.

# రైతులు వాణిజ్య పంటలు వేసేలా అధికారులు ప్రోత్సహించాలి

**– వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి**

**భారతీయ వెలుగు: తెలంగాణ బ్యూరో, జనవరి:29,**
అధిక దిగుబడితోపాటు లాభసాటి పంటలను పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధిక సాంద్రత పంటల సాగు, నానో యూరియా, డిఎపి వాడకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా పంటల సాగుకు ప్రోత్సహించాలన్నారు. పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలను రైతులకు తెలియజేయాలన్నారు. సన్న రకం వరిని సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, అదేవిధంగా సన్న రకం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు అదనంగా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఎలాంటి వరిని పండిస్తే అధిక లాభాలు వస్తాయో అనే విషయాన్ని కూడా రైతులకు సూచించాలని ఆమె తెలిపారు. రైతులు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని






ఆమె సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు రూపొందించిన వివిధ రకాల పంటలు సాగు చేసే విధంగా శాఖ పరంగా దృష్టి సారిస్తామన్నారు. రైతులకు వివిధ కంపెనీల వల్ల నాణ్యమైన విత్తనాలను అందించక పోవడంవల్ల రైతులు మోసపోతున్నారని, రైతులకు ముందస్తుగానే అన్యాయం జరగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల దిగుబడి తక్కువగా వస్తుందని, రైతులందరూ సమయానుకూలంగా నాట్లు వేసే విధంగా రైతులకు సూచించాలన్నారు. సన్న రకాల వరిని పండించడంతోపాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, రాజా మధు శేఖర్, ఏడిఏలు సందీప్, శంకర్ రాథోడ్, లక్ష్మీ కుమారి, వెంకటేశం, కొమరయ్య, మండల వ్యవసాయ, విస్తరణ +తీవవ్ఆఅస్త్రం, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా కొరడా:

- జూబ్లీహిల్స్ ‘నీరూస్’కు తాళాలు
- అగ్నిమాపక నిబంధనలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా
- జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ నీరూస్ షోరూంను సీజ్ చేసిన అధికారులు
- నాంపల్లిలో మరో ఫర్నిచర్ షోరూంకు కూడా తాళం
- నాంపల్లి దుర్ఘటన తర్వాత తనిఖీలు ముమ్మరం
- సెల్లర్లలో కమర్షియల్ వ్యాపారం చేస్తే చర్యలు తప్పవు...
- ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి



**భారతీయ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు.. గురువారం జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ వస్త్ర దుకాణం ‘నీరూస్’ తో పాటు నాంపల్లిలోని మరో ఫర్నిచర్ షోరూంను సీజ్ చేశారు.

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్‌లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు.

అనంతరం అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు.

ఈ రెండు షోరూంల వద్ద ‘ఫైర్ అన్ సేఫ్’ బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# అభివృద్ధి కోసం పోరాడే వారికే ఓటు వేయండి

**- జనం మెచ్చిన సేవకుడు...**
**- బిజెపి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభ్యర్థి ఆర్. సతీష్ కుమార్ ( నరేష్ కుమార్ )**
**- భారతీయ వెలుగు: తెలంగాణ బ్యూరో, జనవరి:29,**

**(శంకర్పల్లి మున్సిపల్ )**



సామజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం పోరాడే వారికే ఓటు వేయండం మంచిదనే భావన భారతదేశం లో స్వాతంత్రం అనంతరం 70 సంవత్సరాల తర్వాత రావడం అభినంద నీయమని పలువురు సనాతన ధర్మం పరిరక్షణకు పాటు పడుతున్న వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శంకర్ పల్లి పట్టణం తోపాటు, మండలం పరిధిలో నీ అన్ని గ్రామాల్లో ఉన్నంతలో తనకు తోచినంత ప్రజలకు సహాయం చేస్తూ...జనం మెచ్చిన సేవకుడుగా

బిజెపి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆర్. సతీష్ కుమార్ అలియాస్ (నరేష్ కుమార్) ను పార్టీలకు, కుల, మతాలకు అతిహితంగా అందరూ మెచ్చిన సేవకుడుగా మద్దతు పలుకు తున్నారు. ఈ మార్పుకు అయన గతంలో చేసిన సేవా కార్యక్రమాలు...1997 నుండి నరేష్ కుమార్ ఎన్నో సామాజిక సేవలు చేస్తూ ఉన్నారు. కార్గిల్ యుద్ధ సైనికులకు విరాళాలు సేకరణ, పురాతన ఆలయాల అభివృద్ధి, చెందిప గ్రామంలో శితిలమైన మరఖత శివాలయంను పునర్నిర్మాణం, గత ఎనిమిదేళ్ల క్రితం వీరముష్టి సంఘం వాళ్ళు చేసిన మోసానికి బలైన ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాల కోసం శంకర్పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఐదు రోజులు నిరాహార దీక్ష చేసిన సంగతి తెలిసిందే. శంకర్ పల్లి లోని ఫాతేపూర్ ఊరు బ్రిడ్జిపై ప్రస్తుతం రోడ్డుపనులు జరుగుతున్నాయి. అంటే ఆరు నెలల క్రితం సేవా ఫౌండేషన్ సభ్యులతో నరేష్ కుమార్ రోడ్డుపై ధర్నా చేయడం, వీడియోలు చేసి సోసియల్ మీడియాలో వైరల్ చెయ్యడం, ఆర్డీవో కు ఫిర్యాదు చేసి నిరాహార దీక్షక సిద్ధం కావడంతో రోడ్డు పనులు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున పండగ సందర్భంగా గాలిపటాలను ఎగురవేయడం రద్దు చేసుకొని, ఆర్మీ సోల్జర్లకు సన్మానం చేసి విద్యార్థులకు దేశభక్తి పై అవగాహన కల్పిస్తున్నారు. శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో గ్రామ పంచాయతీ చరిత్రలోనే ఆసుపత్రి ముందు నిరాహార దీక్ష చేసిన మొట్టమొదటి నాయకుడు ఆర్. నరేష్ కుమార్ అని స్థానికులు మర్చిపోని సంఘటన అని చెప్పవచ్చు. శంకర్పల్లి నుండి సంగారెడ్డి వరకు డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు వేయించారు. శంకర్ పల్లి లో ప్రమాదాలు జరిగినా సమస్యలు వచ్చినా బాధితులకు మొదట గుర్తుకు వచ్చేది, నరేష్ కుమార్ కు ఫోన్ చేయడమే. ఆలస్యం చేయకుండా పరుగు పరుగున వెళ్లి అండగా నిలిచి అధికారులతో మాట్లాడి సహాయం చేసి, సమస్యల పరిష్కారానికి ముందుకు పోతారు. అలాగే పాఠశాల పిల్లలకు దేశభక్తి, దైవభక్తి హిందూ సనాతన ధర్మంపై అవగాహన కల్పిస్తున్నారు. 10 ఏళ్ల క్రితం వివేకానంద స్కూల్ దగ్గర రోడ్డు ప్రమాదంలో చేతులు కోల్పోయిన ప్రతాపరెడ్డిని ఐదు సంవత్సరాల క్రితం రావులపల్లి చెందిన మల్లేశ్వరి, గణేష్ నగర్ కు చెందిన వడ్డే విజయ్, విద్యార్థులకు ప్రమాదల్లో కాళ్ళ చేతులు పోవడంతో వారికి అండగ నిలిచారు. నరేష్ కుమార్ వంటి వ్యక్తులు నాయకుడుగా (కౌన్సిల్) గా గెలిస్తే ఊరు దశనే మారి పోతుందని అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు. భారతీయ జనతా పార్టీ తరపున ఈ రోజు శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయం నందు బీజేపీ పార్టీ అభ్యర్థిగా 12:30 గంటలకి ఆర్. సతీష్ కుమార్ (నరేష్ కుమార్ ) 13 వా వార్డ్ లో నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ కే. ఎస్. రత్నం బీజేపీ స్టేట్ పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాములు గౌడ్, శంకర్ పల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలకు తనకు పార్టీ తరపున పోటీ చేసేందుకు బిఫామ్ కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షతులైతున్న ప్రజలు బీజేపీ పార్టీ కి ఈ మున్సిపల్ ఎన్నికలో విజయం అందిస్తారని అయన తెలిపారు.

# పనిచేయని సీసీ కెమెరాలతో గ్రామ భద్రత ప్రమాదంలో తక్షణ చర్యలు తీసుకోవాలని పుట్టపాక గ్రామస్తుల డిమాండ్

**భారతీయ వెలుగు డిసెంబర్ 29**

సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని పుట్టపాక గ్రామం పనిచేయని సీసీ కెమెరాలతో గ్రామ భద్రత ప్రమాదంలో -- తక్షణ చర్యలు తీసుకోవాలని పుట్టపాక గ్రామస్తుల డిమాండ్ పుట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కేవలం పేరుకే ఉన్నాయే తప్ప, చాలావరకు



పనిచేయని పరిస్థితిలో ఉన్నాయి. దీనివల్ల గ్రామస్తుల భద్రత తీవ్ర ప్రమాదంలో పడుతోంది. ఇటీవల పుట్టపాక గ్రామానికి చెందిన వంగూరి అశోక్ గారి ఇంట్లో వస్తువులు చోరీకి గురికావడం జరిగింది. ఈ విషయమై ఆయన గ్రామపంచాయతీని సంప్రదించగా, గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని అధికారులు తెలియజేయడం జరిగింది. ఇది గ్రామ ప్రజలలో ఆందోళన కలిగిస్తోంది.

కావున,

**- గ్రామంలోని అన్ని సీసీ కెమెరాలను తక్షణమే పరిశీలించి**
**- పనిచేయని కెమెరాలను మరమ్మత్తు చేయించి**
**- నిరంతరం పనిచేసే విధంగా బాధ్యత తీసుకోవాలని**

గ్రామ సర్పంచి గారు మరియు గ్రామపంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పుట్టపాక గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలలో పోటీచేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**భారతీయ వెలుగు సంగారెడ్డి జనవరి 29 నిరంతరం పోరాడే ఎర్రజెండా బిడ్డలను గెలిపించండి**



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం

సంగారెడ్డి మున్సిపాలిటీలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నిరంతరం ప్రజల కోసం పోరాటే ఎర్రజెండా బిడ్డలను సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వారిగా సభ్యులు బీరం మల్లేశం అన్నారు ఈరోజు అభ్యర్థులతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం, మల్లేశం మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీలో అనేక సంవత్సరాల నుంచి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు కలిసివచ్చే శక్తులతో లౌకికవాద వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా మునిసిపల్ ఎన్నికల్లో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు

ఎన్నికలంటే కేవలం ధనం, మద్యం మాత్రమే చర్చకు రాకుండా ప్రజల సమస్యలు ప్రజల మౌలిక వసతులు కల్పన ప్రధాన అజెండా ఉండే విధంగా ఎన్నికల ప్రచారం ఉండాలని భవిష్యత్తులో ఏర్పడబోయే పాలకవర్గాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే అందులో వామపక్ష అభ్యర్థుల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలని అలా ఉండే విధంగా సమాజంలోని అన్ని ప్రజాతంత్ర శక్తులు ఆలోచించి రానున్న ఎన్నికల్లో కులము, మతము , మద్యం , డబ్బు లాంటి వాటికి లొంగకుండా నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మౌలిక మౌలిక వసతుల కల్పన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని సొంత ఇల్లు లేని పేదల కోసం ఇళ్ల స్థలాలు కోసం, భూమి లేని పేదల కోసం భూ పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో సిపిఎం పార్టీ బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి, సాయిలు సిపిఎం పార్టీ అభ్యర్థి, మురళి నాయకులు, యాదగిరి లకన్, మహేష్, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# 4,వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షరీఫ్



**గజ్వేల్ జనవరి 29,భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి షరీఫ్ గురువారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 4 వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

# 15 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నక్క సంతోషి రాములు గౌడ్

**- నక్క సంతోషి రాములు గౌడ్ కు జరుగుతున్న మద్దతు -**



**గజ్వేల్ జనవరి 29, భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నక్క సంతోషి రాములు గౌడ్ పోటీ చేస్తున్నారు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వార్డ్ అభివృద్ధి కోసం కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నాం అని 15,వ వార్డ్ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు ఏ ఇంటికి వెళ్లిన చేతి గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు ఎల్లవేళలో ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరిస్తారని అన్నారు

# 2 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గోలి మమత సంతోష్

**- గోలి మమత సంతోష్ కు పెరుగుతున్న మద్దతు**



**గజ్వేల్ జనవరి 29, భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోలి మమత సంతోష్ పోటీ చేస్తున్నారు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని ఏ ఇంటికి వెళ్లిన కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని 2 వ వార్డు ప్రజలకు సేవ చేయడం కోసం కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నామని ప్రజలు ఆశీర్వదించి 2 వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గాడి పల్లి కళ్యాణి



**గజ్వేల్ జనవరి 29,భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2 వ వార్డు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి గాడి పల్లి కళ్యాణి భాస్కర్ గురువారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 2 వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

# 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అత్తెల్లి స్రవంతి వెంకటేశం



**గజ్వేల్ జనవరి 29,భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2 వ కౌన్సిలర్ అభ్యర్థిగా అత్తెల్లి స్రవంతి వెంకటేశం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 వ వార్డ్ కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

# 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షహా నాజ్ సమీర్

**గజ్వేల్ జనవరి 29,భారతీయ వెలుగు**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి షహా నాజ్ సమీర్ గురువారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 2 వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

# బహుజన మహానీయుల స్ఫూర్తితో సమ న్యాయ పోరాటం

- ఐ ఎల్ పి ఎ క్యాలెండర్ ఆవిష్కరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలస సుధీర్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
భారతదేశంలో వేల సంవత్సరాల నుండి అణచివేతకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాలు చేసిన త్యాగధనులు బహుజన మహానీయుల ఉద్యమ స్ఫూర్తిని అణగారిన సమాజానికి తెలియజెప్పడం ద్వారా దేశంలో సమ న్యాయం సాధించవచ్చని, సామాజిక న్యాయ పోరాటంలో బహుజన న్యాయవాదులు ముందుండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలస సుధీర్ లు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 2026 కాలెండర్ ను ఆవిష్కరణ చేసి వారు మాట్లాడారు. దేశ ప్రజల విముక్తి కోసం పోరాటం చేసి ఎన్నో హక్కులు సాధించిపెట్టిన మహానీయుల చరిత్రతో కాలెండర్ ముద్రించడం



గొప్ప విషయమని అన్నారు. బహుజన మహావీరుల చరిత్రను న్యాయవాదులకు బోధించి చైతన్యం చేయాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ చట్టం, రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన న్యాయవాదులకు దేశ వాస్తవ చరిత్ర తెలియాల్సిన అవసరముందని, న్యాయవాదులను చైతన్యం చేస్తే 90 శాతం బహుజన సమాజం చైతన్యం చెంది బహుజన రాజ్యాధికార పోరాటానికి బాటలు పడతాయని అన్నారు. ప్రపంచానికి విలువలు బోధించిన గౌతమ బుద్ధుడు, ఆధునిక భారత దేశంలో అణగారిన ప్రజలకు, మహిళలకు విద్యనందించి, సత్య బోధన చేసిన



మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బ్రిటిష్ కాలంలోనే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించి సామాజిక న్యాయానికి బాటలు వేసిన సాహు మహారాజ్, దేశంలో అడ్డమైన మూడాచారాల వల్ల జరుగుతున దోపిడి నుండి బయటపడాలని స్వాభిమాన ఉద్యమం పునాదిగా బహుజన రాజకీయ ఉద్యమం చేసి ప్రపంచ మన్నలను పొందిన వీరుడు పెరియార్, సామాజిక అసమానతలపై యుద్ధం ప్రకటించి మెజార్టీ సమాజానికి భక్తితో పాటు విద్య బోధించి చైతన్యం చేసిన వీరుడు నారాయణ గురు, అసమానతలను తొలగించి సమసమాజ స్థాపనకు రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపరచిన బాబాసాహెబ్ అంబేద్కర్, ఓటు ద్వారా బహుజన రాజ్య స్థాపనకు బాటలు వేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ లతో పాటు బహుజన మహానీయులైన ఛత్రపతి శివాజీ, ఫాతిమా షేక్, సంత్ గాడ్గే బాబా, రమాబాయి, భాగ్యరెడ్డి వర్మ, రవిదాస్, సేవాలాల్ మహరాజ్, జల్కారీబాయి, బసవన్న, మారోజు వీరన్న, నంగేలి, అయ్యంకాళి, కబీర్ దాస్, సహీద్ ఉద్దంసింగ్, పూలన్ దేవి, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న, యోగి వేమన రెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, గురు నానక్, చాకలి ఐలమ్మ, జోగేంద్ర నాథ్ మండల్, సామ్రాట్ అశోకుడు, కొమరం భీమ్, బిర్సా ముండా, వీర బ్రహ్మేంద్రస్వామి ల పోరాట చరిత్రతో పాటు కాలరాం మందిర్ సత్యాగ్రహం, మహ్మద్ సత్యాగ్రహం, బీమాకోరేగాం వీరుల చరిత్ర, అంబేద్కర్ కుల నిర్మూలన చరిత్ర, పూలే చెప్పిన గులాంగిరి చరిత్ర, మూలనివాసి న్యాయవాద న్యాయవాద దినోత్సవం, బహిష్కృత కులాల సభ, పూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ చరిత్ర, పూనా పాక్ట్, బౌద్ధ దీక్షా దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, మనుస్మృతి దహన దినోత్సవం, బామ్ సెఫ్ ఆవిర్భావ దినోత్సవం చరిత్రలను ముద్రించిన కాలెండర్ బహుజన దిక్సూచిగా పని చేస్తుందని, బహుజన ఉద్యమాలకు గొప్ప స్ఫూర్తిని, శక్తిని అందిస్తుందని సాయిని నరేందర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, దయాల సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పంచగిరి బిక్షపతి, రాష్ట్ర కమిటి సభ్యులు జున్ను పద్మ, ఎగ్గడి సుందర్ రామ్, వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్, హనుమకొండ, వరంగల్ బార్ ఐ ఎల్ పి ఎ కన్వీనర్లు పెండ్యాల అనిల్, పూసపాటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ నాయకులు చింత సాంబశివరావు, రమాకాంత్, శశిరేఖ, శ్రీధర్ గౌడ్, నిర్మలా జ్యోతి, అరుణ, న్యాయవాదులు మల్లయ్య యాదవ్, నరింగరావు, లడె రమేష్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ప్రవీణ, సంధ్య, జె జె స్వామి, భవాని ప్రసాద్, జన్ను ప్రభాకర్, జార్జ్, సాంబయ్య, పద్మ, రేష్మ, బరుపటి వినయ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ భూముల అప్పగింత కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి అవసరమైన 949 ఎకరాల భూమిని కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం అందజేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు అదనంగా అవసరమైన 253 ఎకరాల భూ సేకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించింది. ఈ సందర్భంగా వరంగల్



ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. కాకతీయుల వారసత్వాన్ని కలిగిన వరంగల్‌కు విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయిన మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఈ రోజు కీలకమైన ముందడుగు పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుమారు 200 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందని, ఇప్పుడు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన అదనపు భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇది వరంగల్ చరిత్రలో నిలిచిపోయే రోజు అని వ్యాఖ్యానించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయితే వరంగల్ ప్రాంతంలో ఆర్థికాభివృద్ధి వేగంగా పెరుగుతుందని, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యాపార, పర్యాటక రంగాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.300 కోట్లు నిధులు కేటాయించిందని, ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో మామునూరు ఎయిర్‌పోర్ట్ అంశాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిస్తూ వేగంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రెండు నుంచి రెండున్నర సంవత్సరాల లోపు మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరే దిశగా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యా సంస్థలకు సెలవు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
మేడారం మహాజాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ (శుక్రవారం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవును ప్రకటించినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రకటించిన సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం)ను పనిదినంగా పరిగణించనున్నట్లు పేర్కొన్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# వనం (వెదురు కర్రలను) గద్దె పై ప్రతిష్టించిన గిరిజన భక్తులు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
ఆసియాలో అతి పెద్ద జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నిన్న రాత్రి సారలమ్మ గద్దెకు చేరగా నేడు సమ్మక్క తల్లి చిలుకల గుట్ట నుండి గద్దెల వద్దకు చేరుకోనుంది. సమ్మక్క రాక సందర్భంగా ముందుగా వనం (వెదురు కరళ్లను) గద్దె పై ప్రతిష్టించారు. జాతరలో వనం ( వెదురు) కు విశిష్ఠత ఉంది వనం అంటే ఆదివాసీ భాషలో అడవి అని అర్థం ఈ వనం నుండి తల్లులు గద్దెల పైకి వస్తారు కాబట్టి ముందుగా ఏపుగా ఎరిగిన వెదురు కార్లను ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క గడ్డెవద్దకు తీసుకు వచ్చి గద్దె పై ప్రతిష్టిస్తారు. వనం (వెదురు) తీసుకు వచ్చిన తరువాత చిలుకల గుట్ట నుండి సమ్మక్క ను తీసుకువస్తారు.

# పారిశ్రామిక రంగంలో యువత రాణించాలి

- ఫిబ్రవరి 1న అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం రజతోత్సవ వేడుకలు
- ప్రారంబించునున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎపి మంత్రి టి.జి.భరత్,

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో,జనవరి 29**
దేశ ఆర్థికాభివృద్ధికి రెండు దశాబ్దాలకు పైగా అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం (ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్) ఎంతో కృషి చేస్తున్నదని, ప్రభుత్వ సహకారంతో రానున్న రోజుల్లో యువతకు పారిశ్రామిక రంగంలో మెళకువలు నేర్పించడంతో పాటు ఎంఎస్ఎంఈ లకు ప్రోత్సాహం అందిస్తామని ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్ అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి తెలిపారు. ఎ.ఐ.ఎ.వి.ఐ.ఎఫ్ రజతోత్సవాలను 2026 ఫిబ్రవరి 1న హైదరాబాద్ నానక్ రామ్ గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ 'ప్రధాన్ కన్వెన్షన్'లో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ గురువారం జరిగిన ఎఐఎవిఐఎఫ్ ప్రి లాంచ్ మీడియా సమావేశంలో అధ్యక్షులు రాంబాబు



పబ్బిశెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బత్తుల, సంయుక్త కార్యదర్శి కాశి విశ్వనాధం చింత, ట్రెజరర్ విజయ ప్రసాద్ గుంపల్లి, కన్వీనర్ మంచి రాజశేఖర్, మీడియా చైర్మన్ ఎర్రం బాలక్రిష్ణ తదితరులు కలిసి ఫోరం రజతోత్సవాల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని తెలిపారు. ఈ 25 ఏళ్లుగా యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, వ్యాపార, వాణిజ్య రంగాలలో పారిశ్రామికవేత్తలకు అవసరమైన సూచనలు, సలహాలను అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామన్నారు. అలాగే రజతోత్సవ



వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్, గౌరవ అతిథులుగా నిజామాబాద్ ఎంఎల్ఏ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎం.ఎల్.సి బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఎంఎల్ఏ లు, ఎంపిలు, ఐఎఎస్ లు, ఐపిఎస్ లు, ఆర్యవైశ్య ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొంటారని నిర్వాహకులు వివరించారు. ఈ వేడుకల్లో పారిశ్రామిక రంగం పట్ల యువతలో ఆసక్తిని పెంపోందించేందుకు 50 సంబంధిత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

# జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిబిజేపే అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు
- పరామర్శించిన రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్‌టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, టీబీజేపే ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తా కుమారుడు హర్షిత్ తేజను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. సిద్ధిపేట జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత్ తేజ తన మామయ్యతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ తీవ్ర ప్రమాదంలో అతనికి కుడికాలు, కుడిచేయి విరిగాయి. ప్రస్తుతం పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, నేడు శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య హర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, సామ్రాట్ గుప్తా కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం

- మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కి కృషి
- మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 29**
మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ గురువారం వరకు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ**

మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు



వివరించారు.

దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప-లక్నవరం-జంపన్న వాగు వరకు పైప్లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్ డ్యాములు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి – మంత్రి సీతక్క**

సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగానికి, మీడియా మిత్రులకు

**సీతక్క అభినందనలు తెలిపారు.**

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి పనులు

**భారతీయ వెలుగు హైదరాబాద్,జనవరి 29**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులను ప్రారంభోత్సవ కార్యక్రమాలలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గురువారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన 11 వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది.

# ఎలక్షన్ అబ్సేర్వర్ జితేందర్ రెడ్డి , ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ నామినేషన్ కేంద్రం ను సందర్శిన

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 29**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ ఆధ్వర్యంలో ఎలక్షన్ అబ్సర్వర్ జితేందర్ రెడ్డి, ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో



తీసుకుంటున్న భద్రతా చర్యలు, సౌకర్యాలపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.
నామినేషన్ కేంద్రంలో అభ్యర్థులు, వారి ప్రతినిధులు, మద్దతుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను అబ్సర్వర్ సూచించారు. అలాగే ఎన్నికల నిబంధనలను అతిక్రమించేలా ఎలాంటి చర్యలు చోటుచేసుకోకూడదని, ప్రతి అంశాన్ని వీడియో రికార్డింగ్, రిజిస్టర్ల ద్వారా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయిని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లెక్కల్లో నమోదు చేయాలని తెలిపారు. ప్రచారంలో నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖర్చుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ రోజున కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు.
టీపీఓ శ్రీధర్ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రంలో పారిశుధ్యం, తాగునీరు, షామియానాలు, క్యూలైన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అభ్యర్థులు ఒక్కొక్కరుగా నామినేషన్ దాఖలు చేసేలా క్రమబద్ధమైన విధానం అమలు చేస్తున్నామని తెలిపారు.
జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, అక్రమాలు జరగకుండా కఠినంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.
మొత్తంగా జమ్మికుంట మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి, ప్రతి దశను జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని ఈ సందర్శన స్పష్టం చేసింది.

# 38వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన నెలకంటి రాము



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**
రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ అభ్యర్థిగా నెలకంటి రాము గురువారం నామినేషన్ దాఖలు చేశారు. హనుమాన్ నగర్, అంబేద్కర్ నగర్, వినోబా నగర్, మల్లికార్జున్ నగర్ ఏరియాలలోని డివిజన్ ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో వచ్చి ఆర్జీ వన్ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, డివిజన్ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, వెంకటస్వామి, సంపత్, నవీన్, ప్రకాష్, లింగయ్య, బొంతల వెంకటేష్, సునీల్, అభిషేక్, నారాయణ, సింహాచలం లక్ష్మణ్, గంగారావు, రాములు, కోనయ్య, రాజయ్య, పోశెట్టి, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 10వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన ఉల్లంగుల రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**
రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలతో ఉల్లంగుల రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నానని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాతని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని అన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# సాయి ఆశ్రమానికి ఎల్ఈడి లైట్స్ అందజేత
## బాలవికాస్ పిల్లల సేవా భావానికి అభినందనలు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 29**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతాబ్ది మహోత్సవాలను పురస్కరించుకొని "మానవసేవే మాధవసేవ" అనే స్వామివారి దివ్య సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో బాలవికాస్ పిల్లలు ఆదర్శవంతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఉన్న సాయి సత్య, సాయి నిత్యశ్రీ, సాయి మానసిక దివ్యాంగుల ఆశ్రమాలకు వెలుతురు సౌకర్యం మెరుగుపరిచే ఉద్దేశంతో సుమారు రూ.5,000 విలువైన మూడు ఎల్ఈడి లైట్స్ ను అందజేశారు. అంతేకాకుండా ఆశ్రమానికి అవసరమైన కొంత సామాగ్రిని, అక్కడ నివసిస్తున్న పిల్లలకు బిస్కెట్లు, అరటి పళ్ళు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస్ పిల్లలు మాట్లాడుతూ, స్వామివారు సూచించిన మార్గంలో కోరికలపై అదుపు పాటిస్తూ, తమ చిన్నచిన్న అవసరాలను తగ్గించుకొని పొదుపు చేసిన మొత్తాన్ని సమాజ సేవ కోసం వినియోగించామని తెలిపారు. ఆ విధంగా సమకూర్చిన అమౌంట్‌తో



ఆశ్రమ అవసరాలు తీర్చడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.
ఎల్ఈడి లైట్స్ అందజేయడం ద్వారా ఆశ్రమంలో వెలుతురు సమస్య తొలగి, అక్కడి పిల్లలు, సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస మార్గంలో నడుచుకుంటూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కన్నసతీష్ కుమార్,ప్రియా సాయి, సాయి సత్య, సాయి నిత్య,ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, బాలవికాస్ పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు పొందింది.

# 31 నుండి ఫిబ్రవరి 2 వరకు సిఎం కప్ క్రీడా పోటీలు
## - రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**
రామగుండం కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జింక మల్లేశం తెలిపారు. జనవరి 31 న శనివారం బాలికలు, మహిళలు కబడ్డీ, కోకో, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న సోమవారం బాలురు పురుషులకు కబడ్డీ, కోకో,




వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడునని అయన తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను నియోజకవర్గం స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనేవారు తప్పక సీఎం కప్ రిజిస్ట్రేషన్ ఫారం ఆధార్ కార్డు జిరాక్స్ తమ వెంట తీసుకు రావాలని ఆయన కోరారు రిజిస్ట్రేషన్ చేయనివారు పోటీలో పాల్గొనుటకు అనుమతి లేదు అనే విషయాన్ని గమనించగలరని అయన స్పష్టం చేశారు. వివరాలకై క్లస్టర్ ఇంచార్జ్ ఎం రమాదేవి ఫిజికల్ డైరెక్టర్ ని సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ మొబైల్ నెంబర్ 9491480393లో సంప్రదించాలని అయన కోరారు.

# ఎన్నికల్లో 36వ డివిజన్ నుండి నామినేషన్ వేసిన కల్వల శిరీష సంజీవ్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**
రామగుండం కార్పొరేషన్ 36వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో డివిజన్ లో గెలిచి కార్పొరేటర్ గా సమస్య ఉంది అంటే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తూ ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా, గెలిచే ముందు ఏలా ఉన్నాడో ఇప్పుడు అలాగే ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నానాన్నారు. మళ్ళీ అవకాశం ఇస్తే ప్రజల్లోనే ఉంటూ డివిజన్ అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతాను అంటూ ప్రజల్లోకి వెళుతున్నాడు.



ఇప్పటికీ డివిజన్ గాంధీనగర్, జై భీమ్ నగర్, బస్టాండ్ కాలనీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, 14 ఫైనాన్స్ నిధులు, సీఎస్ఆర్ నిధులతో డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, సీసీ రోడ్ లు వేయించారు, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడం, విధి లైట్లు, నాలాలలో ప్రతి ఎండాకాలం సిల్ట్ తీపియడం, కరోనా సమయంలో కూడా డివిజన్ లో అందరికి స్పందించానని తెలిపారు. తనకు డివిజన్ ప్రజలు కుటుంబంలాంటివారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. డివిజన్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని అన్నారు.

# రేపటితో ముగియనున్న నామినేషన్ ప్రక్రియ
## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :జనవరి 29**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ రేపు 30.01.2026 (శుక్రవారం) సాయంత్రం 5 గంటలతో ముగుస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెల్లడించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరించబడతాయని తెలిపారు. రాజకీయ పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు, అలాగే స్వతంత్ర అభ్యర్థులు కూడా గడువు ముగిసేలోపు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు.
ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని, సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత ఎలాంటి పరిస్థితుల్లోనూ నామినేషన్లు స్వీకరించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. కావున అభ్యర్థులు చివరి నిమిషం రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందుగానే నామినేషన్ కేంద్రానికి చేరుకొని అన్ని పత్రాలు సరిగా పరిశీలించుకుని నామినేషన్ దాఖలు చేయాలని ఆయన కోరారు.
నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు.

# హుజూరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 29**

**- మున్సిపల్ పోరులో ఆధిక్యం దిశగా కాంగ్రెస్..**
**- బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి పలువురి చేరిక.**

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వ్యూహాత్మక



అడుగులు వేస్తున్నారు. దాంట్లో భాగంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన జున్నోజు భాస్కర్,లవన్,శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకు దగ్గరయిందనీ,సంక్షేమాన్ని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలుస్తారని అన్నారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి,సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం...

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**
రామగుండం: మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు అకౌంటు అసిస్టెంట్ యుసింగ్ టాలీ, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సులలో 3 నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీస్ ముస్లిం, సిక్కు, జైన్స్, బుద్దిస్ట్, పార్సిస్ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండి 18 ఏళ్ల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 3 తారీకు లోపు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. కలెక్టరేట్ రూమ్ నెంబర్ 232 సమర్పించాలన్నారు. ఫోన్ నెంబర్ 08728 222266 సంప్రదించాలన్నారు.

**గోదావరిఖని సెంటర్ ద్వారా దరఖాస్తులు...**

గోదావరిఖని గౌతమీ నగర్ లో ఉన్న బ్రాంచి అనైత్య ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని సెంటర్ డైరెక్టర్ రోహిణి మేడమ్ తెలిపారు. గౌతమీ నగర్, కే సి పుల్లయ్య టెక్నో స్కూల్ సమీపం వివరాలకు 6302957525 సంప్రదించాలన్నారు.

# 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అంబటి నర్సింగ్



**భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 29**

మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీస్సులతో ఈ రోజు నామినేషన్ వేయడం జరిగింది గ్రామం లో మంచి పట్టు ఉండడం నిత్యం వార్డులో ఉంటూ అందరికి ఏదో ఒక విధంగా సహాయ పడుతూ వార్డు సమస్యలను అధికారులదృష్టికి తీసుకువెళ్లి అసంస్యను వెంటనే పరిష్కరించడం కలిసచీ అంశాలు కావడం గెలుపుకు దోహతపడుతాయని గ్రామప్రజలు తెలుపుతున్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ 11 వ వార్డు బీజేపీ



# పార్టీ చైర్మన్ అభ్యర్థిగా రాపర్తి సంతోష్

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని జనవరి 29**

మంథని మున్సిపల్ 11 వ వార్డు బీజేపీ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా రాపర్తి సంతోష్ నామినేషన్ వేయడం జరిగింది బీజేపీ పార్టీ లో సీనియర్ నాయకులు గా ఎన్నో సంవత్సరాలుగా సేవలు చేసిన అనుభవం ఉండడం, నిత్యం వార్డులో ఉంటూ అందరికి సుపరిచితులు గా ఉండటం కలిసొచ్చే అవకాశం ఉంటుందని పలువు అంటున్నారు.

# రోడ్డు భద్రత పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం

- హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు



**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 29**

హుజురాబాద్ రవాణా కార్యాలయంలో హుజురాబాద్ వాహనముల అధికారి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా మీడియా ప్రతినిధులకు ప్రజలకు సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం సీట్ బెల్ట్ తప్పనిసరి మద్యం సేవించి వాహనం నడపరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని తెలియజేశారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకపోవడంతో పాటు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు తెలియజేశారు. రోడ్డు భద్రత ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం మత్స్యకారుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి 29**

టీడీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగిందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రఅన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను మోసం చేస్తోందని, కూటమి ప్రభుత్వంపై అన్యాయంగా నిందలు మోపుతున్నారని విమర్శించారు. హవాలా ద్వారా నగదు అందజేసినట్లు సమాచారముందని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వార్తలు పెడతామని బెదిరిస్తున్నారని... ఈ మొత్తాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు మనుగడకు అవకాశం లేదని, అందుకే రోజూ సమావేశాలు పెట్టి బురదజల్లాలని చూస్తున్నారని మంత్రి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌తో పాటు వైసీపీ గత ప్రభుత్వంలో చేసిన స్కామ్‌లు బయటపడుతున్నాయని, వాటిని డైవర్ట్ చేయడానికే కొంతమంది నాయకులు ఇలాంటి మాటలు వాడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు నిజంగా పని చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మత్స్యకారులు ధైర్యానికి, తెలివితేటలకు మారుపేరని అన్నారు మంత్రి సవిత. సముద్రంతో పోరాడుతూ సమాజానికి ఆహారం అందిస్తున్న వారి కృషి అమోఘమని కొనియాడారు. మత్స్యకారుల కుటుంబాలు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నాయని తెలిపారు. ఎన్టీఆర్ కాలం నుంచి బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టీడీపీ అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన ఆదరణ-1, ఆదరణ-2 పథకాలు బీసీల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడ్డాయని చెప్పారు. ఇప్పుడు ఆదరణ-3 పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వల్ల బీసీ కులాలు ఎంతో నష్టపోయాయని అన్నారు. మత్స్యకారులకు ఇచ్చే భృతి రూ.10,000 ఉండగా.. దాన్ని సీఎం చంద్రబాబు 20,000కు పెంచారన్నారు. 2014-19 మధ్య 10 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.

# గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

- యువతరం బుక్ రీడింగ్ వైపు మళ్లాలి :
- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక:జనవరి 29**

తెలుగు రాష్ట్రాలలో పుస్తక పఠన సంస్కృతిని మరింత విస్తరించాలనే లక్ష్యంతో చేపట్టిన గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్‌ను వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. సమాజంలో జ్ఞాన వికాసం, చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ,

నేటి యువతరం లుక్ రీడింగ్‌కే పరిమితమై బుక్ రీడింగ్‌ను విస్మరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల మోజులో పడి యువత తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటూ, తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు.

యువతరం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, పుస్తకాలను తమ జీవితంలో



భాగం చేసుకోవాలని సూచించారు. పుస్తకాలు మనిషిని సక్రమ మార్గంలో నడిపించి, మంచి ఆలోచనలతో పాటు సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. చదువుతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, జ్ఞానం ద్వారానే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు.

వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీన హైదరాబాద్‌లో ప్రారంభమై అమరావతిలో ముగియనున్న గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని యువత, విద్యార్థులు, పుస్తక ప్రియులు, పాఠకుల్లో చదువుపై ఆసక్తిని మరింత పెంపొందించాలనే ఉద్దేశం ఉందని తెలిపారు. ఈ బస్సు యాత్రలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని, పుస్తక పఠన ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో

కవి, గాయకులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, గ్రంథాలయ ఉద్యమం కమిటీ కరీంనగర్ సభ్యులు తోడేటి చందు,

దరిపెల్లి మురళి, ముద్దసాని శ్రీనివాస్, రాయణవేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, పుస్తక పఠనమే సమాజాన్ని సక్రమ దిశలో నడిపించే శక్తివంతమైన ఆయుధమని పేర్కొంటూ, ఈ గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్రను ప్రజలంతా ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు పట్టణ యువత కూడా పుస్తకాల వైపు మళ్లి, చదువుతో జ్ఞానం సంపాదించి సమాజాభివృద్ధికి దోహదపడతారని పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జమ్మికుంట శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గుర్తింపు

**- వాగు ప్రాంతంలో కలకలం -- కేసు నమోదు చేసిన పోలీసులు**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 29**

జమ్మికుంట పట్టణ శివారులోని కాకతీయ డిజి స్కూల్ వెనుక వైపు ఉన్న వాగు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బయటపడటంతో స్థానికంగా తీవ్ర కలకలం నెలకొంది. గురువారం మధ్యాహ్నం ఈ ఘటన వెలుగులోకి రాగా, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

ఈ ఘటనకు సంబంధించి జమ్మికుంట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా



విధులు నిర్వహిస్తున్న పర్ల మహేష్ ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కటికవాడ గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ గురువారం మధ్యాహ్నం పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మేకలను మేపుకుంటూ వాగు ప్రాంతానికి వెళ్లిన సమయంలో అక్కడ సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని పురుషుడు కదలికలేని స్థితిలో పడి ఉండటం గమనించినట్లు తెలిపారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కొన్ని రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మృతదేహం సమీపంలో ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించకపోవడంతో మృతుడి వివరాలు తెలియరాలేదని తెలిపారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మరణానికి గల కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం స్పష్టమవుతాయని పేర్కొన్నారు. మృతుడు ఎవరు, ఎక్కడికి చెందినవాడు అనే కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు, పరిసర ప్రాంతాల సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గద్దెకు చేరిన సమ్మక్క తల్లి..

- మేడారం కోయ పూజాలచే వనంలో నుంచి జనంలోకి ప్రత్యేక పూజలతో
- లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్న ఖని మినీ మేడారం





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 29:**

గోదావరిఖని సమీపాన గోదావరినది ఒడ్డున 18వ జాతర జరుపుకుంటున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు కానీ విని ఎరుగని రీతిలో మేడారం జాతరను మరిపించే రీతిలో ఏర్పాటు చేసి భక్తుల రాకకై స్వాగతిస్తుంది. ఈ 18వ జాతరకు ఒక ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. గురువారం రాత్రి సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకుంది. ఇప్పటివరకు జరిగిన 17 జాతరలు 1992 నుండి ఫెర్రీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాటయింది ఆనాటి నుండి రోజురోజుకు బలపరుస్తూ భక్తుల రద్దీ పెరుగుతూ గద్దెల నిర్మాణంలో మార్పులు చేర్పులు జరుగుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రతి రెండేళ్లకు ఒకసారి కొనసాగిస్తూనే వస్తుంది ఇటీవల గోదావరి నీరు బ్యాక్ వాటర్ పూర్తి స్థాయిలో నిండి ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలన్నీ మునిగిపోయి వంపు ప్రాంతాల గురి కావడంతో ఈ శాశ్వత నూతన నిర్మాణ పనులను చేపట్టాలని, ఆ సమవ్వసారుల తల్లులు మా రామగుండం నియోజకవర్గం రాజన్న మన అందరి ప్రియతమ నేత ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రోత్సహించి ఒక్కసారి గద్దెల నిర్మాణం పనులు చూసి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా నాకు భక్తుల సౌకర్యాలు కల్పించండి అని సూచించిన ప్రకారంగా వెంటనే నాకు మక్కాన్ సింగ్ స్పందించి సింగరేణి యాజమాన్యంతో నాలుగున్నర కోట్లు ఎన్టిపిసి కార్పొరేషన్ తో మొదలకోట్లు తను స్వయంగా కోటి రూపాయలు ఖర్చు చేసి ఆ తల్లి ని 17 సార్లు కొలిచిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొని మూడున్నర మాసాలు జాతర కమిటీతో సంబంధిత పరిశ్రమల యాజమాన్తో చర్చించి అవిరామ కృషిచేస్తూ 24 గంటలు తాను నిద్రపోకుండా తన అనుచరులను కూడా నిద్రపోనివ్వకుండా సంబంధిత సమస్యలను అలసిపోకుండా పనులు చేయించి ఈనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలలోని గోదావరినది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంలో వెళ్లి విరిసిందని చెప్పుకోవడం హర్షనియం. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ మోక్క రాజయ్య, ముదారి రామచందర్, మురారి నగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ, పిఆర్ఓ పారుపల్లి రాజలింగం, అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ని పరిశీలించిన వెల్దుర్తి ఎంపీడీవో ఉమాదేవి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 29**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం నాడు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన వెల్దుర్తి ఎంపీడీవో ఉమాదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ఎలా చేస్తున్నారు అని పరిశీలించి, మధ్యాహ్న భోజనం చేయడం జరిగింద అని వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు నిత్యం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని నిర్వహిస్తున్నటువంటి భోజన పథకాన్ని పరిశీలించడం జరిగిందని నేటి పౌరులే రేపటి భావితరాల భారత దేశ ఔన్నత్యాన్ని భారత పౌరుషాన్ని కాపాడే భావి తరాల పౌరులుగా ఎదగాలని ఉద్దేశంతోనే ప్రతి ఒక్క నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలలో చదువుకొని నేడు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య అంశాలను నేర్పిస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి





ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సంపాదించుకొని వారు చదువుకున్నటువంటి రోజుల్లో కష్ట కాలంలో చదువులను చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించుకొని ఉద్యోగరీత్యా తమ విధులను నిర్వహిస్తున్నటువంటి సందర్భంలో విద్యార్థిని విద్యార్థులు తమ సొంత కుటుంబ సభ్యుల పిల్లలుగా భావించి విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణను నేర్పడమే కాకుండా ఆటపాటలలో కూడా వారు ముందు ఉండాలని ఉద్దేశంతోనే వారు తమ విధులను నిర్వహించడమే కాకుండా విద్యార్థిని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు గానీ భావించి వారికి ఎన్నో విధాలుగా వారి భవిష్యత్తులో బాగుపడాలని ఉద్దేశంతోనే విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యాంశాల సారాంశాన్ని కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి ప్రతి ఒక్క సందేశాన్ని క్షుణ్ణంగా సమీక్షించి వారికి పాఠాంశా రూపంగా బోధించడం జరుగుతుందని తల్లిదండ్రుల తర్వాత గురువే ప్రత్యక్ష దైవం అని గురువు నేర్పిన విద్య జీవిత కాలానుసారం మరవలేని జీవిత కాల పాఠంశమని గురువు లేనిదే విద్య లేదని విద్యార్థిని విద్యార్థులు కూడా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపై ప్రేమ అనురాగాలతో ఉంటూ వారు చదువుకున్నటువంటి పాఠ్యాంశంలో ఎటువంటి ఒడిదులుకులు ఉన్న వారిని సంప్రదించి మీరు చదువుకుంటున్న పాఠ్యాంశాలను ఎటువంటి సమస్యలు ఉన్న మరల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని చదువులో ముందంజలో ఉండి మన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంతో పేరు తీసుకురావాలని ఇప్పటికే జిల్లాలోని మన పాఠశాల అంటే ఒక గుర్తింపు ఉన్నది అని ఆ గుర్తింపు రావడానికి పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బందితోనే వచ్చింది అని ఆమె తెలియజేశారు విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులు కూడా మీ యొక్క పిల్లలను ఇంటి వద్దకు వచ్చిన తర్వాత తమ పిల్లలకు ఎటువంటి పనులు చెప్పకుండా చదువుపై శ్రద్ధ చూపి చదువుకునే విధంగానే వారికి సమయపాలన కేటాయిస్తే వారు చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి అవకాశం ఉంటుంది అని ఆమె తెలియజేశారు జిల్లా ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు మధ్యాహ్నం భోజనం ఎంతో రుచికరంగా ఉంది అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఎం. పి. ఓ. నవీన్, విజయ్, శ్రీనివాస రావు పాల్గొన్నారు..

# మహిళకు అత్యవసర శస్త్ర చికిత్స

**పెద్దపల్లి జనవరి 29 భారతీయ వెలుగు ,**
పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 సంవత్సరాల ఒక మహిళకు గర్భసంచిలో అధిక మొత్తంలో గడ్డలు ఏర్పడి బాధపడుతూ ఉంది. సదరు మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ సదరు పేషెంట్ ను పరీక్షించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించి , వెంటనే ఆ మహిళకు అత్యవసర శస్త్ర చికిత్స చేసి గర్భసంచిని , అందులోని గడ్డలను తీసివేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ రవళిక ,డాక్టర్ కృష్ణవేణి.
అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 23 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో 13.5 ఎంఎం స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది, మరియు ఈ మహిళకు



మూడు నెలల క్రితం సిజేరియన్ జరిగి మూడు నెలల బిడ్డ ఉంది. ఈ మహిళ గురించి పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ గారికి చెప్పి సదరు మహిళకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందేలా చేయండి అని చెప్పారు. ఈమెకు గురువారం రోజు వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి అధునాతన పద్ధతిలో డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము మరియు డాక్టర్ స్వాతి. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను
ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు

## పని దినాలు పెంచినందుకు ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలా...

- **గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడం కోసమే వి బి జి రామ్ చట్టం..**
- **కేవలం చట్టంలో రామ్' అనే పేరున్నందుకే 'వి.బి.జి. రామ్ జీ' ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్:**
- **వి బి జి రామ్ చట్టంపై తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**
- **మీడియా సమావేశంలోబీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.**

**కరీంనగర్ జనవరి 29 భారతీయ వెలుగు ,**
ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత భారత్ గ్యారెంటీ వి బి జి బిరామ్ జీ - 2025' చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం దారుణమని, పని దినాల పెంపే లక్ష్యంగా, గ్రామ స్వరాజ్యం బలోపేతమే లక్ష్యంగా తీసుకువచ్చిన వి బి జి రామ్ చట్టంపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని , కేవలం వి బి జి రామ్ చట్టంలో 'రామ్' అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం రోజున మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు.వి బి జి రామ్ చట్టంపై బుధవారం రోజున



మానకొండూరులో తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలను బిజెపి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వి బి జి రామ్ చట్టంపై దుష్ప్రచారం చేయడం, ప్రజలను తప్పుదారి పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేడు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ మంచి పని చేపట్టినా అడ్డుపడటమే కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందని ఆయన ఘాటుగా విమర్శించారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలను వ్యతిరేకించిన కాంగ్రెస్‌ను దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించిన ఇంకా ఆ పార్టీకి బుద్ధి రావడం లేదన్నారు. దేశ ప్రజల కోసం, దేశహితం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రజల మద్దతుతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలతో నేడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితం చేసినా ఆ పార్టీ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. ప్రధానంగా వి బి జి రామ్ చట్టంపై
కూలీలకు ఏటా 125 రోజుల పని కల్పించే చట్టబద్ధమైన గ్యారెంటీ, పనిచేసిన 15 రోజుల్లోపే నేరుగా ఖాతాల్లోకి వేతనాల జమ, దేశవ్యాప్తంగా ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం జరిగిందని తెలిపారు. చట్టం వల్ల
తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులను కేటాయించి ఉపాధి కూలీలకు కేంద్రం అండగా



నిలబడిందని ఆయన పేర్కొన్నారు.డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందనికాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2014 వరకు కేవలం 1,89 వేల కోట్ల రూపాయలు ఉపాధి పనికి కేటాయిస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు గ్రామగ్రామాన తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, భూగర్భ జలాల పెంపునకు, మౌలిక వసతుల కల్పనకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. కూలీల కడుపు కొట్టేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల, వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, వి బి జి రామ్ జి జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,మియపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, బొగ్గుల రమేష్,వార్డు సభ్యులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, పోచంపల్లి శ్రీనివాస్,మీసా

## మేడారం జాతరలో చిన్నపిల్లలకు 'క్యూఆర్' కోడ్ రిస్ట్ బ్యాండ్ వేయించండి

- **తప్పిపోయిన ఇద్దరు చిన్నారుల ఆచూకీ గంటల్లోనే లభ్యం**
- **మల్టిజోన్ -2 ఐజిపి శ్రీ ఎస్ . చంద్రశేఖర్ రెడ్డి**

**హైదరాబాద్ :జనవరి 29: భారతీయ వెలుగు ,**
మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర-2026 సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మల్టీ జోన్ -2 ఐజిపి శ్రీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతర రద్దీలో చిన్నారులు తప్పిపోయే ప్రమాదం ఉన్నందున, వారి రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'క్యూఆర్ కోడ్ రిస్ట్ బ్యాండ్' వ్యవస్థను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సహకారంతో భక్తులు వచ్చే ప్రధాన మార్గాల్లో 11 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, చిన్న పిల్లలకు ఈ బ్యాండ్లను ఉచితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు.
హన్మకొండ హయగ్రీవాచారి గ్రౌండ్,
హైదరాబాద్‌లోని ఉప్పల్, ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లలో
కరీంనగర్ ,పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం,
కాటారం బస్ స్టేషన్లతో పాటు...
వరంగల్ రైల్వే స్టేషన్,కాజిపేట్ రైల్వే స్టేషన్లలో రిస్ట్ బ్యాండ్లను అందజేసే కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. జాతరలో ఎవరైనా చిన్నారి తప్పిపోయినట్లు కనిపిస్తే, వారి చేతికి ఉన్న రిస్ట్ బ్యాండ్‌పై గల క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్ ద్వారా



స్కాన్ చేయాలన్నారు. అలా స్కాన్ చేసిన వెంటనే లభించే ఫోన్ నంబర్ ద్వారా సదరు బాధితుల బంధువులకు లేదా పోలీసులకు సమాచారం అందించి, చిన్నారులను క్షేమంగా వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చవచ్చని ఆయన వివరించారు. ఎస్ఐబి, ఐజిపి శ్రీమతి బి .సుమతి, వోడాఫోన్ వారి సహకారంతో ఈ వినూత్న సాంకేతిక ప్రక్రియను రూపొందించామని తెలిపారు. ఈ నూతన ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని భక్తులను కోరారు.కాగా, ఈ క్యూఆర్
రిస్ట్ బ్యాండ్లు జాతరలో ఇప్పటికే సత్ఫలితాలను ఇస్తున్నాయని ఐ జి పి వెల్లడించారు. తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను కేవలం గంటల వ్యవధిలోనే గుర్తించి, వారి తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చినట్లు తెలిపారు. కరీంనగర్ బస్టాండ్‌లో రిస్ట్ బ్యాండ్ వేయించుకున్న మురళీకృష్ణ కుమారుడు అరియాన్ష్ (4) అనే బాలుడు జాతరలో తప్పిపోగా, ఈ సాంకేతికత ఆధారంగానే అతడిని త్వరగా గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే హనుమకొండ హయగ్రీవచారి గ్రౌండ్స్‌లో రిస్ట్ బ్యాండ్ ధరించిన గోవిందరావుపేట గ్రామానికి చెందిన మిల్కీ అనే బాలిక కూడా తప్పిపోయిన కొద్దిసేపటికే తన తండ్రి గుంజ నాగరాజు చెంతకు చేరిందని ఐ జి పి శ్రీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.

## మహిళలకు పోలీసులు అండగా ఉండాలి

**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**. హైదరాబాద్ జనవరి 29 భారతీయ వెలుగు ,**
మహిళల భయాలు ఆసరాగా తీసుకుని కొందరు ఆకతాయిలు బ్లాక్ మెయిల్ చేస్తున్నార ని
. మహిళలకు పోలీసులు అండగా ఉండాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని
. ఇంటి దగ్గరే ఒఐఆర్ నమోదు లాంటి నిర్ణయాలు మంచివ ని తెలిపారు
. జ×ణ అధికారి చారు సిన్హా ప్రకటన మహిళలు... ఆడపిల్లల తల్లిదండ్రులకు వెపన్ అని
. ఆడపిల్లల తో ఫోటోలు తీసుకుని బ్లాక్ మెయిల్ చేస్తున్నార ని
. పోలీసులు... ఆడపిల్ల తల్లిదండ్రులు ఇచ్చే ఫిర్యాదు ను బహిర్గతం చేయకండి
. సంచారం బహిర్గతం చేస్తే ప్రైవసీ దెబ్బతీస్తుంది...జీవితం బలి తీసుకునే ప్రమాదం ఉంటద ని అన్నారు
.ట్రాప్ అయిన అమ్మాయి కి సమస్య కాకుండా చూడాలి పోలీసులు అని
. నాయకులు...అధికారుల వ్యక్తిగత సంబంధాల వార్తలు వేయకుండా ఉండండ ని
. అది మంచి పద్ధతి కాద ని
. ప్రింట్.. ఎలెక్ట్రానిక్.. సోషల్ మీడియా వాళ్ళు సంయమనం పాటించండి
. ప్రైవసీ నీ... ఇష్టాయిష్టాలను ఇంకొకరు వేలు పెట్టొద్ద ని అన్నారు
. సైకో..బ్లాక్ మెయిల్ చేసే వాళ్ళ విషయం లో చట్టాలు ఉన్నాయి ..న్యాయస్థానాలు ఉన్నాయ ని
. రాజకీయ నాయకుడి గా పోలీసులతో కోట్లాడతా అని
. ఇది పొలిటికల్ గేమ్
. పోలీస్..పాలిటిక్స్ ఎప్పుడూ ఉండేదే అని తెలిపారు
.ఁంతీ హయంలో ఓ అమ్మాయిని సతాయించిన వాళ్ళను ఎన్కౌంటర్ చేశార ని
. దీ=ా ప్రభుత్వం లో ఒక ఎన్కౌంటర్ చేశారు... వ్యక్తిగత అభిప్రాయాలు వేర ని
. రాజ్యాంగ పరంగా ఎన్కౌంటర్ సమర్థించలేం అని
. కానీ వ్యక్తిగతంగా సమర్ధిస్తుంటార ని
. కొన్ని సార్లు అలాంటి భయం ఉండాల ని
. ఫోన్ లు కమ్యునికేషన్ కోసం వచ్చాయి.. కానీ కొందరు వాడుకుంటున్నార ని అన్నారు
. బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులు...అమ్మాయిల ఫోటోలు బయటకు వస్తే.. పోలీసు అధికారులు బయట పెట్టకండ ని
జ×ణ అధికారి చారు సిన్హా నిర్ణయం మంచి నిర్ణయం అని
పోలీసులు సీక్రెట్ ఆపరేషన్ చేయండి..కానీ బయటా పెట్టకండి
. మోస పోయిన అమ్మాయికి భరోసా ఇచ్చేలా పోలీసు చర్య ఉండాల ని
. మోసం చేయాలని ఆలోచన వస్తేనే భయం కలిగేలా చేయండ ని అన్నారు
. క్రిమినల్ ట్రాప్ చేసి...అమ్మాయి కుటుంబాన్ని బ్లాక్ మెయిల్ చేస్తే... సజ్జనార్ కరెక్ట్
. న్యాయస్థానం ఒప్పుకున్నా..ఒప్పుకోక పోయినా ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని చెప్పారు

## ఆర్మీ గ్యారిసన్‌లో 108 అడుగుల భారీ జాతీయ పతాకావిష్కరణ

**హైదరాబాద్: జనవరి 29: భారతీయ వెలుగు**
భారత సైన్యం అత్యున్నత క్రమశిక్షణకు, నిరంతర అప్రమత్తతకు మారుపేరని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కొనియాడారు. హైదరాబాద్‌లోని మెహదీపట్నం ఆర్మీ గ్యారిసన్‌లో భారత సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 108 అడుగుల ఎత్తైన భారీ జాతీయ పతాకాన్ని గురువారం నాడు గవర్నర్ ఆవిష్కరించారు. 'ఫ్లాగ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' సహకారంతో ఏర్పాటు చేసిన ఈ హై-మాస్ట్ జెండాను ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.
ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. భారత సాయుధ దళాల వృత్తి నైపుణ్యం, నిస్వార్థ సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మాజీ సైనికులు సేవలను ప్రత్యేకంగా అభినందించారు. దేశభక్తి, క్రమశిక్షణను అలవర్చుకుని నవ భారత నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఎన్‌సీసీ కెడెట్లకు పిలుపునిచ్చారు. ఇంతటి భారీ పతాకాన్ని స్పాన్సర్ చేసిన ఫ్లాగ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు నవీన్ జిందాల్‌ను గవర్నర్ అభినందించారు.
బైసన్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ.. పరిపాలన విభాగం, బైసన్ డివిజన్ మధ్య ఉన్న సమన్వయానికి ఈ భారీ పతాక ఏర్పాటు ఒక నిదర్శనమని అన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న మెహదీపట్నం గ్యారిసన్‌లో ఈ జెండాను నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి. ఆనంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి, సైబరాబాద్ సి. పి ఎం. రమేష్, ఉన్నత స్థాయి ఆర్మీ అధికారులు, ఎన్‌సీసీ కెడెట్లు మరియు ఫ్లాగ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ

**హైదరాబాద్ జనవరి 29 భారతీయ వెలుగు**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం 27-01-2026, మంగళవారం సాయంత్రం 3.00 గంటలకు, హైదరాబాద్, ఖైరతాబాద్‌లోని ఎవీఔూదీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్ గారి అధ్యక్షతన .కె.అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి ఎవీఔూదీ మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ. బి.శ్యామ్ గారి చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది.
ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్‌కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరడం జరిగినది. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్ గార్లు, హైదరాబాద్ జిల్లా టి.జి.వో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ఆశన్న, ట్రెజరర్ మదుగూరి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఎస్.ఎంజుల రెడ్డి , సంయుక్త కార్యదర్శులు డాక్టర్.క్రొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి.పెరయ, డాక్టర్.సునీత జోషి, ఎం.డి. గౌస్, పబ్లికేషన్ సెక్రెటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టి.వి సరస్వతి, డాక్టర్.సాయిబాబా, బి .జ్యోతి, సి.జి.ఎం.చంద్రజ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ యొక్క ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ స్టెరాయిడ్ ఇంజక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న జిమ్ ట్రైనర్ అరెస్ట్ -- రూ. 1,20,000 విలువైన సొత్తు స్వాధీనం

**హైదరాబాద్ ఎ జనవరి 29, భారతీయ వెలుగు ,**
యువత ప్రాణాలతో చెలగాటమాడుతూ, ఎలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (వెస్ట్ జోన్) బృందం అరెస్ట్ చేసింది. నిందితుడి వద్ద నుండి సుమారు రూ. 1.20 లక్షల విలువైన ఇంజక్షన్లు మరియు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.
నిందితుడి వివరాలు:
రషీద్ మత్లూబ్ ఖాన్ (40), వృత్తి: జిమ్ ట్రైనర్.
నివాసం: బిలాల్ మసీదు వెనుక, నటరాజ్ నగర్, జిర్రా, హైదరాబాద్.
స్వాధీనం చేసుకున్న వస్తువులు:
100 బాటిళ్ల మెఫెంటెర్మైన్ సల్ఫేట్ (Mephentermine Sulphate) ఇంజక్షన్లు (ఒక్కొక్కటి 30ఎంల్).
ఒక వీవో (ఎ×మూ 28జు) మొబైల్ ఫోన్.
మొత్తం విలువ: రూ. 1,20,000/-
కేసు వివరాలు: జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్న రషీద్ మత్లూబ్ ఖాన్, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బాడీ బిల్డింగ్ చేసే యువతను లక్ష్యంగా




చేసుకున్నాడు. కండరాలు త్వరగా పెరగాలని కోరుకునే యువకులకు ఎలాంటి లైసెన్స్ లేదా డాక్టర్ సలహా లేకుండా ఈ ప్రమాదకరమైన స్టెరాయిడ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు జిర్రా ప్రాంతంలో నిందితుడిని పట్టుకున్నారు.విచారణలో వెల్లడైన విషయాలు: నిందితుడు ఈ ఇంజక్షన్లను గుజరాత్‌లోని సూరత్ నుండి 'ఇండియా మార్ట్' ద్వారా తన భార్య (ఫర్జానా బేగం) పేరుతో కొరియర్ ద్వారా తెప్పించుకుంటున్నట్లు విచారణలో అంగీకరించాడు. ఇవి సాధారణంగా తక్కువ రక్తపోటు (హైపో టెన్షన్) చికిత్సకు వాడతారని, కానీ యువత వీటిని బాడీ బిల్డింగ్ కోసం వాడి ప్రాణాంతకమైన గుండె, కాలేయ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని పోలీసులు తెలిపారు. స్టెరాయిడ్లు కొనుగోలు చేసిన యువకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు.
నేర చరిత్ర: నిందితుడు రషీద్ మత్లూబ్ ఖాన్ గతంలో కూడా పలు నేరాల్లో పాల్గొన్నాడు:
అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (జతీ. చీశీ. 102/2026) పరారీలో ఉన్నాడు.
అబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 256/2024) మరియు టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ. 86/2024)లలో ఇతనిపై కేసులు నమోదై ఉన్నాయి.టాస్క్ ఫోర్స్ వెస్ట్ జోన్ ఇన్స్పెక్టర్ చ. యదేందర్, ఎస్.ఐ. ఎం.డి. జాహెద్ మరియు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

- సమ్మక్క గద్దె సమయానికి కోటికి మించే అవకాశం

-- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్ జనవరి 29 భారతీయ వెలుగు ,**
మేడారం సమ్మక్క--సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.
తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.
మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ
మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.
ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.
బాసర--భద్రాచలం టెంపుల్ సర్క్యూట్
దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.
జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక
జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప--లక్నవరం--జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.
మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం
మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.
దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి
సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.శనివారం వనప్రవేశంశనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ
- ఐదేళ్లలో 15 కోట్ల రూపాయలకు పైగా సిఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత.

**హైదరాబాద్ జనవరి 29, భారతీయ వెలుగు**



సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది.
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది.
ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి శ్రీ గట్టు స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో 15 కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాదిరూపాయలు వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు మరియు విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## బాలసదనం, రక్తసంబంధీకులనుండి పిల్లల దత్తత ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్





**కరీంనగర్ జనవరి 29 భారతీయ వెలుగు ,**
కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్ కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు.కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్ కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గాన పర్వీన్, సిడబ్ల్యుసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత..



**హైదరాబాద్ 29 జనవరి భారతీయ వెలుగు**
శంషాబాద్ ఆరాంఘడ్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు
జరుపుతున్న సయ్యద్ సమీర్ (27) అనే యువకుడిని రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్ చందర్, ఎస్సై అఖిల్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 570 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సయ్యద్ సమీర్‌ను, గంజాయిని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించినట్లు సీఐ తెలిపారు. మరో కేసులో 340 గ్రాముల గంజాయి పట్టివేత.. గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివేకానందనగర్‌లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న పూజారి శవణ్ కుమార్ (30)ని ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది పట్టుకున్నారు.నిందితుడి వద్ద 340 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
నిందితుడిని, గంజాయిని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

## 25వ డివిజన్ బిజెపి తరపున నామినేషన్ దాఖలు చేసిన కటకం లోకేష్..

**కరీంనగర్ జనవరి 29 భారతీయ వెలుగు ,**




కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ (సుభాష్ నగర్) బిజెపి తరపున కటకం లోకేష్ గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కరీంనగర్ నగరపాలక సంస్థ 25 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు కటకం లోకేష్ ఈ సందర్భంగా చెప్పారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ లో పోటీ చేయబోతున్న కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్ జనవరి 29 భారతీయ వెలుగు

సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. జిల్లా అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరుల సమక్షంలో అభ్యర్థులను ప్రకటించారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డులు ఉండగా, 4, 22 ,33 వార్డులు మినహా మిగిలిన 36 వార్డుల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల పేర్లను గురువారం వెల్లడించారు.



1వార్డు – కుమ్మరి కృష్ణ
2వ వార్డు – ఆవుల సునీత
3వ వార్డు– నందనాయకుల కుమార్
4వ వార్డు – పెండింగ్
5వ వార్డు – బీబీ పూర్నూర్ జహాన్
6వ వార్డు – ఎండీ ఖాజా నవాజుద్దీన్
7వ వార్డు – వంశీ కృష్ణ
8వ వార్డు – భూమేష్
9వ వార్డు – శ్రీలత శ్రీశైలం
10వ వార్డు – శైలేందర్ రెడ్డి
11వ వార్డు – గడ్డం తులసి రామ్
12వ వార్డు – ప్రవీణ్ (సీఎస్ఐ)
13వ వార్డు – బేగరి వీణా కుమారి
14వ వార్డు – భవాని శంకర్ (భువి)
15వ వార్డు – దన్నారం సుష్మిత
16వ వార్డు – శాంతి
17వ వార్డు – జ్యోతి
18వ వార్డు – యశస్విని
19వ వార్డు – గుర్రం ఝాన్సీ
20 వ వార్డు– అనీస్ సుల్తానా ( మోతే శ్యామ్)
21వ వార్డు – తోపాజీ వీణా హరీష్
22వ వార్డు – పెండింగ్
23వ వార్డు – కూన వనిత
24వ వార్డు – ఉల్ఫత్ సుల్తానా
25వ వార్డు – అయేషా సుల్తానా
26వ వార్డు – షేక్ షఫీ హాఫీజ్
27వ వార్డు – ఎం. శిరీష శశికాంత్
28వ వార్డు – జీ. సంగీత మహేష్
29వ వార్డు – నీరుడి మీన
30వ వార్డు – జి. మనీష
31వ వార్డు – జగ్గరి సతీష్ రెడ్డి
32వ వార్డు – జగ్గరి రమ్యశ్రీ
33వ వార్డు – పెండింగ్
34వ వార్డు – రిజ్వాన బేగం (అడ్డు)
35వ వార్డు – కడమంచి నర్సమ్మ
36వ వార్డు – సాతెల్లి మాధురి
37వ వార్డు – జార్జ్ మాథ్యూ
38వ వార్డు – నదీమ్

# కేవలం కాంట్రాక్టర్లు, మంత్రివర్గం మారాయి తప్ప కమిషన్ల విధానం మాత్రం అలాగే కొనసాగుతోంది.

- బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ జనవరి 29 భారతీయ వెలుగు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, స్కాంల విషయంలో కాంగ్రెస్ -- బీఆర్ఎస్ పార్టీల మధ్య తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహార శైలి ఒకే విధంగా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంద ని పేర్కొన్నారు

గత బీఆర్ఎస్ పాలనలో గొర్రెల పంపిణీ స్కాం జరిగిందని ఆరోపణలు వచ్చాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ఆ స్కాంపై ఇప్పటివరకు ఎలాంటి సమగ్ర విచారణ జరగడం లేద ని

నైని కోల్ బ్లాక్ విషయంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగిన అదే కాంట్రాక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. కేవలం కాంట్రాక్టర్లు, మంత్రివర్గం మారాయి తప్ప కమిషన్ల విధానం మాత్రం అలాగే కొనసాగుతోంది.

ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో కూడా నిజమైన విచారణ జరగడం లేదు. జరుగుతున్నది అంతా యాక్టింగ్ మాత్రమే. యాక్షన్ తీసుకోవడం లేదు. నోటీసులు ఇచ్చి పబ్లిసిటీ చేసుకోవడానికే పరిమితమవుతున్నార ని తెలిపారు

లిక్కర్ పాలసీ విషయంలోనూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలసీలనే కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా అంగీకరిస్తోంద ని అన్నారు

మొత్తం మీద గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంల విషయంలో ఒకే ధోరణితో వ్యవహరిస్తున్నాయన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాల ని

ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కాంలపై 100 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, కేసీఆర్ గారిని జైలుకు పంపిస్తామని, అక్కడే డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టిస్తామని మాటలు చెప్పారు. కానీ ఇప్పుడు కేవలం సిట్ విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, ప్రధాన నిందితులను కాపాడుతున్నారు తప్ప ఏ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవ ని అన్నారు

తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడమే కాంగ్రెస్ -- బీఆర్ఎస్ పార్టీల ప్రధాన పని అయిపోయింద ని



గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, కేవలం రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కానీ అవినీతి కేసుల్లో మాత్రం సిట్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నార ని విమర్శించారు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని బ్యారేజీల వరకే సీబీఐ విచారణ అప్పగించింది. అయితే మొత్తం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు, అవినీతిపై సమగ్ర విచారణ జరగాల్సిందే.నని

ఫోన్ ట్యాపింగ్ కేసులో జరుగుతున్నది యాక్టింగ్ మాత్రమే.. యాక్షన్ తీసుకున్నదేమీ లేద ని అన్నారు

హెచ్ఎండీఏ స్కాం, గొర్రెల స్కాం, జీఎస్టీ స్కాం, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, ధరణి భూదందా, ఫార్ములా ఈ రేస్ అక్రమాలు... ఇవన్నీ బీఆర్ఎస్ పాలనలో వెలుగులోకి వచ్చిన అతిపెద్ద కుంభకోణాల ని

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా, కేసీఆర్ కుటుంబానికి చెందిన ఒక్కరినీ, ఒక్క కీలక బీఆర్ఎస్ నాయకుడినీ జైలుకు పంపలేద ని పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు "తెలంగాణను దోచిన కేసీఆర్ కుటుంబాన్ని చర్లపల్లి జైలుకు పంపుతాం" అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం స్కాం సహా అన్ని అవినీతి కేసులపై తన వద్ద ఆధారాలున్నాయని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేద ని విమర్శించారు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతూ, తప్పుడు కేసులు బనాయిస్తోంద ని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఏ కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరింది, ఎన్ని కమిషన్లు వచ్చాయి అనే అంశాలపై పూర్తిస్థాయి జ్యుడిషియల్ ఎంక్వైరీ జరగాల్సిందే.కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం వంటి అన్ని అవినీతి కేసులపై సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వైరీ జరగాలని బిజెపి డిమాండ్ చేస్తోంది.త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా బిజెపి లేదని కొందరు, బిజెపి మత పార్టీ అని మరికొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.బిజెపికి పెరుగుతున్న ప్రజాధరణను అడ్డుకోవడానికే కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు ఇలాంటి నాటకాలు చేస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గతంలో 163 సర్పంచ్ స్థానాలు మాత్రమే గెలిచిన బిజెపి, ఇటీవలి ఎన్నికల్లో సుమారు వెయ్యి సర్పంచ్‌లు, పదివేల వార్డు మెంబర్లు, 1200 ఉపసర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. ఇది తెలంగాణలో బిజెపి క్రమేణా బలపడుతోందని స్పష్టంగా సూచిస్తోంది.కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే. కాంగ్రెస్ పార్టీకి అవినీతి అనేది అలవాటుగా మారింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక స్కాంలే దీనికి నిదర్శనం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అవినీతికి ఆస్కారం లేకుండా సుపరిపాలన అందిస్తోంది.రాష్ట్రంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణలో పూర్తిగా విఫలమైంది. నోటీసులకే పరిమితమై, ప్రధాన నిందితులను, అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ కు చెందిన బడా నాయకులను అరెస్ట్ చేయడం లేదు. కేవలం కొంతమంది అధికారులపై చర్యలు తీసుకుని చేతులు దులుపుకుంటోంది.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి చదువుల పేరుతో పాలన వదిలేసి అమెరికా పర్యటనకు వెళ్లారు.మొత్తంగా పార్టీలు వేరు కావొచ్చు... బీఆర్ఎస్–కాంగ్రెస్ పార్టీల దోపిడీ విధానం ఒకటే. ప్రజలను మోసం చేయడంలో రెండూ ఒకేవిధంగా ఉన్నాయి.అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి, బిజెపిని గెలిపించాలని తెలంగాణ ప్రజలను కోరుతున్నాను.ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి విఠల్ కప్పర ప్రసాద్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# బిప్రమాదవశాత్తూ కిందపడి మృతి చెందిన కార్మికుడికి మనో ధైర్యం

జూబ్లిహిల్స్ జూబ్లిహిల్స్ యూసుఫ్ గూడ డివిజన్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు మేకల యోహాను మేస్త్రిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తూ కిందపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఫోన్ ద్వారా బాధిత కుటుంబం తో మాట్లాడు వారికి ధైర్యాన్ని ఇచ్చారు..బి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భవన నిర్మాణ బిల్డర్‌తో మాట్లాడి మృతుడి కుటుంబానికి రూ.. 11లక్షల పరిహారం అందేలా ప్రత్యేకంగా కృషి చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి అనుచరులు సంపత్ మల్లికార్జున్ యాదవ్ .తదితరులు పాల్గొన్నారు..

# పోలీసు అధికారిగా నటిస్తూ సైబర్ మోసాలు: అంతర్రాష్ట్ర నేరగాడి అరెస్ట్-44 సైబర్ ఫిర్యాదుల్లో నిందితుడి ప్రమేయం..

**ఎస్.ఆర్. నగర్ పోలీసుల ఘనత**

హైదరాబాద్– జనవరి 29, భారతీయ వెలుగు

నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్స్ సృష్టించి, ఆపై సైబర్ క్రైమ్ పోలీస్ అధికారిగా అవతారమెత్తి అమాయకులను నిలువునా దోచుకుంటున్న ఒక కిలాడీ సైబర్ నేరగాడిని ఎస్.ఆర్. నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో మొత్తం 44 సైబర్ ఫిర్యాదులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

నేరం జరిగిన తీరు (కేసు వివరాలు):

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన జాల సాయి రామ్ రెడ్డి (27) రాపిడో రైడర్‌గా పనిచేస్తూ సులభంగా డబ్బు సంపాదించేందుకు సైబర్ నేరాల బాట పట్టాడు.

స్టెప్ 1: షేర్–చాట్ (రాష్ట్రుతీవజష్ట్రఫ్) వంటి సోషల్ మీడియా వేదికల్లో అమ్మాయిల పేరుతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి యువకులకు వల వేస్తాడు.

స్టెప్ 2: చాటింగ్ ద్వారా వారి ఫోన్ నంబర్లు సేకరించి, కొద్దిరోజుల తర్వాత తానే ఒక సైబర్ క్రైమ్ పోలీస్ అధికారిని అంటూ బాధితులకు ఫోన్ చేస్తాడు.

స్టెప్ 3: "మీరు ఆన్‌లైన్‌లో అసభ్యకర పనులు చేస్తున్నారు, మీపై కేసు నమోదైంది" అని భయపెట్టి, అరెస్ట్ కాకుండా ఉండాలంటే 'ఫైన్' కట్టాలని డిమాండ్ చేస్తాడు.

స్టెప్ 4: బాధితుల నుండి యూపీఐ (ఖూ×) ద్వారా డబ్బులు వసూలు చేసి, డిజిటల్ ఆధారాలు దొరకకుండా వారి ఫోన్లను 'ఫ్యాక్టరీ రీసెట్' చేయిస్తాడు.

తాజాగా ఒక విద్యార్థిని ఇదే విధంగా భయపెట్టి రూ. 97,540 వసూలు చేయడంతో, బాధితుడు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ చేపట్టిన ఎస్.ఆర్. నగర్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని పట్టుకున్నారు.

నిందిడి వివరాలు:

పేరు: జాల సాయి రామ్ రెడ్డి (27).
నివాసం: కరీంనగర్ (స్వస్థలం: పులిగిల్ల, పరకాల, వరంగల్).
వృత్తి: రాపిడో రైడర్.

పోలీసుల హెచ్చరిక: ఈ సందర్భంగా ఎస్.ఆర్. నగర్ ఏసీపీ ఎస్.వి. రాఘవేంద్ర రావు గారు ప్రజలకు పలు సూచనలు చేశారు:


పోలీసులు ఎప్పుడూ ఫోన్ ద్వారా లేదా యూపీఐ ద్వారా ఫైన్లు కట్టమని అడగరని గమనించాలి.

చట్టంలో 'డిజిటల్ అరెస్ట్' అనే పద్ధతే లేదు.

ఎవరైనా అపరిచితులు పోలీస్ అధికారులమని చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి.

ఎస్.ఆర్. నగర్ ఏసీపీ శ్రీ ఎస్.వి. రాఘవేంద్ర రావు, ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీకాంత్ మరియు మహిళా హెడ్ కానిస్టేబుల్ కె. దీన ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# 50వ డివిజన్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బోయినపల్లి ప్రవీణ్ రావు...



కరీంనగర్ జనవరి 29 భారతీయ వెలుగు

కరీంనగర్ నగరపాలక సంస్థ 50 వ డివిజన్ (జ్యోతి నగర్, చైతన్యపురి) బిజెపి అభ్యర్థిగా బోయినపల్లి ప్రవీణ్ రావు గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కరీంనగర్ 50 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు ఈ సందర్భంగా చెప్పారు.

# నన్ను ఎర్రవల్లిలో విచారణ చేయండి: సిట్‌కు కేసీఆర్ ప్రత్యుత్తరం

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ



రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.

**స్పందించిన సిట్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలనే తమ ఆదేశాలకు కేసీఆర్ ఇచ్చిన సమాధానంపై సిట్ స్పందించింది. తేదీ, విచారణ ప్రదేశంపై న్యాయ సలహా తీసుకుని మరో నోటీసు ఇవ్వనుంది. రేపు విచారణకు హాజరుకాలేనన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ అంగీకరించింది. ఎర్రవల్లిలో విచారణ చేయాలనే కేసీఆర్ విన్నపంపై సిట్ న్యాయ సలహా తీసుకోనుంది. ఆ తర్వాత మరో నోటీసును కేసీఆర్‌కు ఇవ్వనుంది.

# మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జనవరి 28, 2026:






2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చెన్నూర్ సి. ఐ. బన్సీలాల్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరి

జనవరి 28, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు,

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి,**

భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జనవరి 28, 2026:






బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మాట్లాడుతూ గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీ లలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని, గనుల మూసివేతకు ముందు, తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యా జిల్లాలో మూసి వేయబడిన బొగ్గు గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మూసివేయబడిన బొగ్గు గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్ల రూపాయలు మంచిర్యాల జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి. జగన్ మోహన్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం. సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 28
రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల



కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లతగత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమికండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారురాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# "షాబాద్ మండల ఉత్తమ ఎమ్మార్వోకు ఘన సన్మానం"

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 28
షాబాద్



రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలానికి చెందిన ఎమ్మార్వో ఎండి. అన్వర్ ఉత్తమ ఎమ్మార్వోగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను బీసీ సేన నాయకులు కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ , ఎమ్మార్వో ఎండి. అన్వర్, ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, న్యాయ సమనాత్వంతో విధులు నిర్వహించి నందుకుగాను ఎండి. అన్వర్‌కు ఈ అవార్డు దక్కడం సంతోషకరమైన విషయం అని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్వోగా ఆయన అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మా రెడ్డి, విట్టలయ్య, అబ్బాస్,తో పాటు పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎండి. అన్వర్,కు నాయకులు శుభాకాంక్షలు

# పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జిగా గోలి రాజేశ్వరరావు నియామకం

**17, 19 కౌన్సిలర్ వార్డుల ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు రాజేశ్వర రావ్**

ఎల్కతుర్తి జనవరి 28 భారతీయ వెలుగు



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17, 19 కౌన్సిలర్ వార్డుల ఎన్నికల ఇన్‌చార్జిగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గోలి రాజేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి పురపాక ఎన్నికలలో మంచి ఫలితాలకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి - భీమ్ భరత్ గారు

**ఏ ఐ సి సి సెక్రటరీ విశ్వనాథం గారు హజరయ్యారు..**
**వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి**
**పేదల కడుపు నింపే ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదులి**
**చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు**
**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 28 చేవెళ్ల



మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామంలో (25 ఆదివారం నాడు) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని గౌరవ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సూచనలతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం కు నిరసనగా,రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామం లో పెద్ద ఎత్తున లిరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు/రాష్ట్ర, టీ యు ఫ్ ఐ

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి
జనవరి 28, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, మంచిర్యాల మున్సిపల్




కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం



పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ.

చింతపల్లి బుధవారం 28 భారతీయ వెలుగున్యూస్.

చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని నెరవేర్చుకోవాలంటే కష్టపడి, ఇష్టంతో చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మన గమ్యం చేరాలంటే మనకు ఉన్న ప్రధాన ఆయుధం చదువే అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను




అందించడం జరుగుతోందని, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇది తమకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ గేమ్స్ మరియు అనవసరమైన విష సంస్కృతికి ఆకర్షితులు కాకుండా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల శ్రమను వృథా చేయకుండా, పాఠశాలకు, గ్రామానికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

నేటి సమాజంలో చాలామంది చెడుకు




త్వరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని, దాన్ని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుంచే మార్పు మొదలవ్వాలని తెలిపారు. అనంతరం పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆరేకంటి మురళి, ఉపాధ్యాయులు రమేష్, లక్ష్మణ్, మోహన్‌లాల్, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాలకు అడ్డుకట్ట వేయాలి

**గ్రామ నర్సరి మరియు గ్రామ అవసరాల కోసం ఇట్టి భూమిని కేటాయించాలి**

**తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**

చింతపల్లి జనవరి 28 భారతీయ వెలుగు న్యూస్

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,



గ్రామంలోని ప్రభుత్వ భూమిని గ్రామ నర్సరీతో పాటు గ్రామ అవసరాల కోసం కేటాయించాలని కోరారు. తీదేడు గ్రామ సర్వే నెంబర్ 3/61/ఆలో ఉన్న సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమి చుట్టూ 24 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బోరు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి కడీలు నాటినట్లు తెలిపారు. అలాంటి ప్రభుత్వ భూమిని ప్రస్తుతం కొందరు అక్రమంగా కబ్జా చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ బోరు ఉన్న భూమిని వ్యక్తిగతంగా స్వంతం చేసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అలాగే, ఎలాంటి పొజిషన్ సర్టిఫికెట్ లేకుండా పాసు పుస్తకాలు సంపాదించి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ ఇతరులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న దాసరి మారయ్యపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డు పార్వతమ్మ, గంటెల అలివేలు సోమయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు మద్రు రామారావు, సోనగంటి గోవర్ధనాచారి, మద్రు శ్రీనివాస రావు, కాయితి బచ్చిరెడ్డి, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల సత్తయ్య, వీరమల్ల జగదీష్, కాయితి బుచ్చిరెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మెండె రాములు తదితరులు హాజరయ్యారు.

# ఆమనగల్ మున్సిపాలిటీ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం.

భారతీయ వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్ మున్సిపాలిటీ 6 వార్డు గుర్రం గుట్టకు చెందిన ప్రజలు బల్బీర్ సింగ్, గోవింద్ సింగ్,ఆనంద్ సింగ్,తుఫాన్ సింగ్,నర్సింగ్,దీపక్ సింగ్,శక్తి సింగ్ హతియార్ సింగ్ గోగిల్ల చంటి,గొగ్గిల్ల నారాయణ,గోగిల జగతి,ఎరుకలి పోచయా. చెదురు వెల్లి సురేష్ గౌడ్. భారతీయ జనతా పార్టీ లో చేరారు వారికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు



ఆచారి.కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి నేనావత్ నరేందర్. భారీ మెజార్టీతో గెలిపించాలని తల్లోజు ఆచారి. కండె హరి ప్రసాద్. కోరారు. కావున ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడాలి ఎల్లప్పుడూ మీకు తోడుగా నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాంలో మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలదే కీలకపాత్ర :

# తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ.

పినపాక, జనవరి 28,
భారతీయ వెలుగు.

విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను పినపాక తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రజా సమస్యలను వెలుకి తీస్తూ అధికారులకు చేరవేయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేటి పోటీ పత్రికా రంగంలో విజన్ ఆంధ్ర పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సమాజ హితాన్ని



దృష్టిలో ఉంచుకుని విజన్ ఆంధ్ర పత్రిక కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, విజన్ ఆంధ్ర ప్రతినిధి కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్, జమ్మికుంటలలో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 జనవరి

హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు.

**ముఖ్య పర్యవేక్షణ అంశాలు:**

నామినేషన్ కేంద్రాలు: హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

స్ట్రాంగ్ రూమ్‌లు ఽ కౌంటింగ్ కేంద్రాలు: హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో



ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

భద్రతా సూచనలు: ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు.

ఈ పర్యటనలో సిపితో పాటు హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సమ్మక్క,సారక్క జాతర ఘనంగా





**భక్తులు క్రమశిక్షణతో పోలీసు శాఖకు సహకరించాలి ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్**

ఎల్కతుర్తి జనవరి 28
భారతీయ వెలుగు

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క,సారక్క జాతర కార్యక్రమాలు ప్రశాంతమైన వాతావరణంలో కొన సాగుతున్నాయి. సారలక్క చిలకల గుట్ట వనం నుండి సారలమ్మ గద్దపైకి ప్రవేశించడంతో జాతరకు ప్రత్యేక వైభవం వచ్చింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జాతర కార్యక్రమాలు పూర్తిగా శాంతియుతంగా, భక్తుల సహకారంతో సాగుతున్నాయని ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# నయీం కేసులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు

హైదరాబాద్: గ్యాంగ్‌స్టర్ నయీం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. గ్యాంగ్‌స్టర్ నయీం తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి పలువురి ఆస్తులను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గుర్తించిన ఈడీ.. రంగారెడ్డి జిల్లా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ వ్యవహారంలో పాశం శ్రీనివాస్, హసీనాబేగం, మహ్మద్ తాహెరా బేగం, సలీమ బేగం, అబ్దుల్ సలీం, అహెలా బేగం, సయ్యద్ నీలోఫర్, అంజుమ్, ఆరిఫ్, హీనాలను నిందితులుగా చేర్చింది. మొదట ఆస్తులను గుర్తించి, తర్వాత యజమానులను బెదిరించి నయీం తన అనుచరులు, కుటుంబ సభ్యుల పేర్లపై బదిలీ చేయాలని ఒత్తిడి తెచ్చేవారని ఈడీ పేర్కొంది. యజమానులు అంగీకరించకపోతే వారిని లేదంటే.. వారి కుటుంబ సభ్యులను అపహరించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తీసుకెళ్లి బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయించేవారని తెలిపింది. దీని ద్వారా అక్రమంగా సంపాదించిన ఆస్తులను చట్టబద్ధమైనవిగా చూపించినట్టు వెల్లడైంది.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131